# తెలుగు జ్యోతి

## తెలుగు కళా సమితి వారి

దీపావళి ప్రత్యేక సంచిక - నవంబర్ 2018



**Telugu Jyothi**
November 2018

A Literary Magazine from
**Telugu Fine Arts Society**

NRITYA MADHAVI GROUP

Imparting Knowledge ... Comprehensively

# Nritya Madhavi Group

***Imparting Knowledge … Comprehensively***

*Kuchipudi dance lessons By* ***Guru Smt. Divya Yeluri***

*Founder/Artistic Director, Nritya Madhavi School Of Dance*

*Off: 732-902-2131,Cell:908-397-2681,Other:908-397-7914*

*Email: NrityaMadhavi@gmail.com*









Nritya Madhavi School of Dance

Where words fail, dance and music speak

***Congratulations***
***and***
***Best Wishes to***
***TFAS Deepavali Celebrations***
***from***
***Nritya Madhavi***



***An Odyssey Of Cultural Entanglement***

తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society, Inc.

A tax exempt and not for profit corporation: Tax Id# 22-2534166
9 Yardley Ct, Franklin Park, NJ 08823: http://www.tfas.net

**Board of Trustees 2018-2020**

**President**
**Sudhaker Uppala**
9 Yardley Ct,
Franklin Park, NJ 08823
(732) 491-6503
*president@tfas.net*

**Vice President**
**Ranga Madisetty**
5 Woodbury Ct,
Edison, NJ 08820
(732) 470-7055
*vicepresident@tfas.net*

**Secretary**
**Madhu Rachakulla**
14 Clemmens Ct
Edison, NJ 08820
(913) 220-9172
*secretary@tfas.net*

**Treasurer**
**Renu Tadepalli**
12 Mistflower Lane
Princeton Jn, NJ 08550
(732) 539-2848
*treasurer@tfas.net*

**Membership Services**
**Damu Gedala**
(856) 577-7112
*membership@tfas.net*

**Cultural & IT Services**
**Venu Yeluri**
(908) 397-7914
**Prameela Gopu**
(732) 670-6575
*events@tfas.net*
*it@tfas.net*

**Youth Services**
**Jyothi Gandi**
(732) 208-9599
*youth@tfas.net*

**Community Services**
**Usha Darisipudi**
(732) 718-4184
*community@tfas.net*

**Advisors**
**Anand Paluri (Chair)**
**Sudhaker Rayapudi**
**Ram Kolluri**
**Dr. Janani Krishna**
**Hari Eppanapally**

**Telugu Jyothi**
**Vignan Kumar Utukuri**
Editor

November 18,2018

## అధ్యక్షుని కలం నుండి...

తెలుగు కళా సమితి సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ దీపావళి శుభాకాంక్షలు. ఇంటిల్లిపాదికి ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని ఇచ్చే వెలుగుల పండగ ఇది.

ఈ దీపావళిని మనందరం కలిసి మరింత ఉత్సాహంగా జరుపుకోవాలని, ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నాము నవంబర్ 18 నాడు. ప్రాంతీయ కళాకారుల చక్కటి ప్రదర్శనలతో మన సంస్కృతిని మీకు అందిస్తున్నాము. అలాగే ప్రముఖ టాలివుడ్ గాయకులు (Indian Idol రేవంత్, ప్రముఖ గాయకులు పృథ్వీ, ప్రముఖ గాయని మౌనిమ) మరియు సినీ తారలతో (లావణ్య త్రిపాఠి, నిఖిల్) మిమ్మల్ని అలరించడానికి ముందుకు వస్తున్నాము.

తెలుగు కళా సమితి గత 33 సంవత్సరాలుగా నిర్విరామంగా అందించిన సాహితీ మణిహారం తెలుగు జ్యోతి పత్రిక. అనివార్య కారణాలవల్ల గత సంవత్సర కాలం నుండి ఇది ప్రచురించబడడం లేదు. నా నేతృత్వంలో క్రొత్త కార్యవర్గం ఏర్పాటు అయిన తరువాత తెలుగు జ్యోతి పునరుద్ధరించాలని సంకల్పించాము. ఈ బృహత్తర కార్యక్రమ నిర్వహణకై శ్రీ ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ అధ్వర్యంలో క్రొత్త సంపాదక వర్గాన్ని ఏర్పాటు చేసాము.

ఇది అనుకొన్నదానికన్నా కష్ట సాధ్యమైనదని, పని చేస్తుంటే తెలిసింది. ఈ online యుగంలో ముద్రణకు అయ్యే ఖర్చు, కావలసిన కథలు, కవితలు వగైరాలు సంపాదించడం అంత సులువైన పని కాదు. అందుకే కథలు, కవితలు, వంటకాల పోటీలు నిర్వహించాము. దీనికి మంచి ప్రతిస్పందన వచ్చింది. అలాగే ధన సహాయంకై దాతలు, advertisers ముందుకు వచ్చారు. మా సంకల్ప బలం, మీ అభిమానం – తెలుగు జ్యోతి ప్రత్యేక సంచిక ఇలా మీ ముందుకు రావడానికి కారణం.

తమ తమ రచనలు పంపిన రచయితలందరికీ ధన్యవాదాలు. అమెరికాలో పుట్టి పెరిగిన యువత నుండి కూడా రచనలు రావడం ముదావహం. ఈ సంచిక కూర్పుకు సహకరించిన శ్రీ శ్రీనివాస్ సగరం గారికి, కథలు కవితలు పోటిలలో గెలిచినా వారికి నగదు బహుమానాలు ఇవ్వడానికి ముందుకు వచ్చిన శ్రీ భావరాజు మూర్తి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఎంతో కృషి సలిపిన తెలుగు జ్యోతి కార్యవర్గానికి సునమస్సులు.

మేము నిర్వహించిన పోటీకి అనుకొన్న దానికన్నా ఎక్కువగా ఆర్టికల్స్ రావడం ముదావహం. వీటిలో కొన్నింటిని మాత్రమే ఈ సంచికలో ప్రచురించగలుగుతున్నాము. వచ్చే సంచికలో మిగతావి ( ప్రచురణకు అర్హత సంపాదించినవి ) ప్రచురిస్తాము. ముమ్ముందు కూడా మీ సహాయ సహకారాలు ఇలాగే ఉండాలని ఆశిస్తూ,

మీ

అనంత సుధాకర్ ఉప్పల

అధ్యక్షులు, తెలుగు కళా సమితి

# Thanks to all our supporters



Telangana American Telugu Association

North America Telugu Society – NATS

American Telugu Association – ATA

North American Telugu Association – NATA

Telugu Association of North America – TANA

Federation of Telugu Associations – FTA

Grand Sponsor

LION mortgage

Vadilal – America's largest Indian ice cream brand

New York Life

Mana Badi – 10 Years of Service to Telugu

MIRCHI – Indian Homestyle Cuisine

LAKSAN Technologies

Vynam.com

MOVERS.Com – For all your moving needs

# Thanks to all our Media Partners

US 1 TV

mana tv

TV5 News

TV9

GK TV

NTV

Telugu NRI Radio

YOYO TV

# సంపాదకీయం

## తెలుగెందుకు ......

తెలుగుజ్యోతెందుకు? గత సంవత్సరం పాటుగా మన పత్రిక ఆగిపోయినా మన జీవితంలో పెద్ద తేడా రాలేదూ, అదేమీ పెద్ద సంగతనిపించలేదు. మఱి మళ్ళీ ఎందుకు ప్రచురిస్తున్నామంటే ......

వ్యవహర్తకి, అంటే సాధారణ వ్యవహారాలతో జీవితం గడుపుకునే వ్యక్తికి నేనొచ్చాను, అన్నం తిన్నాను, మా ఆవిడతో పోట్లాడాను, బజారుకెళ్ళి ఫలానాది కొనుక్కొచ్చాను అన్న సాధారణ వ్యవహారాలకి కేవలం వందా రెండు వందల పదాలు చాలట. అది ఏదో ఒక భాషలో కాదు, ఆంగ్లమైనా, తెలుగైనా, జర్మనైనా ఏ భాషలోనైనా అంతేనట. మనం, అంటే తెలుగు కళా సమితి సభ్యులం, అలా సరిపెట్టుకోవటం లేదు. జొన్నవిత్తుల వారి ఉపన్యాసాలు చెవులప్పగించి వింటున్నాం, బాలమురళి పాటలంటే చెవి కోసుకుంటున్నాం, సినిమా పాటలలో కూడా లయా సాహిత్యం బావున్న పాటలని పదే పదే వింటున్నాం. ఆ మాటకొస్తే తెలుగు కళా సమితి అని ఒక సమితిలో సభ్యులుగా ఉంటున్నాం. భాషని సజీవంగా ఉంచుకుందామని, మన భావాల్నీ మనం చెప్పుకునే కథలనీ, కట్టే పద్యాలనీ తెలుగులో చెప్పుకుందామనీ తహతహలాడుతున్నాం. అందుకని తెలుగు కథలతో, కబుర్లతో ఈ తెలుగుజ్యోతిని మళ్ళీ మీముందుంచుతున్నాం. ఇన్నాళ్ళుగా మూత పడినా మేం అడిగినంతనే దాదాపు 50 కథలూ కవితలూ పంపారు. కొందఱు అదేమిటండీ నా కవితకి బహుమానం ఎందుకు రాలేదూ అని పరుషంగా కూడా అడిగారు. ఆ మాటల్లో పరుషతకి మేము నొచ్చుకోలేదు, మన తెలుగుజ్యోతిలో తమ పేరు పడటం ఎంత గౌరవప్రదమనుకుంటున్నారో కదా అని సంతోషించాం.

బహుమతి వచ్చినవే కాక వచ్చిన వాటిలో మాకు నచ్చిన మఱికొన్ని కథలూ కవితలూ కూడా ప్రచురించాం. అంతే కాదు, అడగగానే పెద్దలు యల్లాప్రగడ మల్లేశ్వరరావు గారు వారి రచన పంపారు. అది కూడా ప్రచురించగలిగాం. మీఱు ఈ పత్రికలో ఏవి నచ్చాయో, అంతకన్నా ముఖ్యంగా ఏవి నచ్చలేదో ఏముంటే బావుంటుందనుకుంటున్నారో చెప్పండి editor@telugujyothi.com కి.

మఱోమాట. కథలూ కవితలేకాక నిత్య జీవితంలో కూడా తెలుగు మాటలు వాడటం, కొత్త కొత్త భావాలకి తెలుగు మాటలు సంతరించడం చేసుకోవాలి. ఉదాహరణకి ఆంగ్లంలో Run అన్న మాటకి Oxford Dictionary వారి ప్రకారం 645 అర్థాలున్నాయట. అన్ని అర్థాలతో ఆ మాట పుట్టలేదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వేల భాషలు మాట్లాడేవాళ్ళు ఆ మాటని రకరకాలుగా ప్రయోగించడం వల్ల అన్ని అర్థాలు ఒచ్చాయి ఆ మాటకి. ఇప్పుడు వాటన్నింటిలో ఏ అర్థంలో వాడినా ఎబ్బెట్టనిపించదు. అలాగే కొత్త మాటలు చేరాయి. ఉదాహరణకి British వారు మన దేశం ఒచ్చిన తరువాతే Mango అన్న మాట English లో చేరిందీ అని మనకందఱికీ తెలుసు. విశాఖపట్టణంలో Dredger మీద పని చేశే పల్లెకారులు – సముద్రంలోనుంచి ఇసుక తవ్వి పోశే ఆ ఓడని – తవ్వోడ అని పిలిచేవారట. ఎంత సరళమైన మాటా, ఎంత సబబైన కొత్త మాటా ఆలోచించండి. ఓ నలభై ఏళ్ళ క్రితం నాటి మఱో మాట: కొత్త ఢిల్లీ స్టేషన్లో English పదాలకి హిందీ అనువాదం చేసినప్పుడు, Chief Ticket Inspector ని "ముఖ్య టికట్ బాబు" అన్నారు ఎంతో సరళంగా చక్కగా. మాయాబజార్ సినిమాలో పింగళివారన్నారూ, ఘటోత్కచుడి చేతనిపించారూ, "ఎవరో ఒకరు పుట్టించక పోతే కొత్త మాటలెలా పుడ్తాయి" అని. అలాగని Railway Signal అంటే ధూమశకట ఆయాగమన ప్రమాద సూచక లోహ పట్టీ అన్న దుర్భాష్యాలూ, దుష్టానువాదాలు చేయనక్కరలేదు.

ఆ సంగతి వెలికి తీసుకురావడానికే వ్రాశాను, మా స్పైన్ యాత్ర గుఱించి. దానిలో నేను చెప్పిన కబుర్లేవీ కొత్త కబుర్లు కాదు. విదేశ యాత్రలు చేశేవారందఱికీ తెలిసినవే. ఐనా ఆ కబుర్లన్నీ సాధ్యమైనంత వఱకు తెలుగు పదాలు వాడుతూ వ్రాశాను. ఫలానా English పదానికి అక్కడ నేను వాడిన మాటకన్నా ఫలానా మఱోమాట ఉచితం కదా అని మీకనిపిస్తే మీఱామాటే వాడండి. అలా "పదుగురాడిన మాట" లలో ఏవో కొన్ని "పాడియై ధర జెల్లు"తాయి. కొత్త మాటలు పుడ్తాయి, కొత్త వాడుకలొస్తాయి, భాష పెఱుగుతుంది.

శలవు

## సంపాదక వర్గం

ఊటుకూరి విజ్ఞాన్ కుమార్ (Editor), భావరాజు భారతి, సంగుభొట్ల లత ( Associate Editor)

## BOT Representatives

దరిసిపూడి ఉష (Associate Editor), గండి జ్యోతి


BBI Law Group, P.C.
Immigration Law Firm
A Tradition of Excellence.
Immigration Law Firm Specializing in:
Employment Based Immigration Matters
Family Based Immigration Matters
EB-5 Investor Visas and Other Investor Treaty Visas
Litigation Services
Other Immigration Matters
Bhanu B. ILINDRA, Esq.,
Attorney-At-Law
Call us
703-496-7722
1037 Sterling Rd #102, Herndon, VA 20170
15 Corporate Pl S #406, Piscataway Township, NJ 08854
www.bbilawgroup.com
contact@bbilawgroup.com

# విషయ సూచిక

| | |
|---|---|
| అధ్యక్షుని కలం నుండి | 1 |
| Sponsors & Supporters | 2 |
| సంపాదకీయం | 3 |
| తెలుగు కళా సమితి కార్యవర్గం | 7 |
| రవీంద్రుని గీతాంజలి సౌరభాలు - యల్లాప్రగడ వేంకట మల్లేశ్వర రావు, హైదరాబాద్ | 9 |
| ఆంధ్రమ్మ వందనాలు నీకు - బోగా మనోహర, ఎడిసన్, న్యూజెర్సీ | 11 |
| Father's Day - నోరి రాధిక, టల్లహాసీ, ఫ్లారిడా | 13 |
| Nature's Paradise : Iceland - Karthik Gandi | 17 |
| ఏకాత్మగ బలుకుటయే- సుప్రభ, మారిస్ టౌన్, న్యూజెర్సీ | 19 |
| మొలకెత్తిన పెసలతో పసందైన తయారీలు - మంచికంటి హైమ, ఎడిసన్, న్యూజెర్సీ | 21 |
| జత కలిస్తే - నామని సుజనాదేవి, హుస్నాబాద్, సిద్దిపేట జిల్లా | 23 |
| నడక ! - కుంతి Secunderabad | 25 |
| చాకి రేవు - బిట్ర సంధ్య, క్రాన్ బరీ, న్యూజెర్సీ | 27 |
| నాన్న ఎవరు?- కలవల గిరిజా రాణి, నవి ముంబాయి | 31 |
| మాస్ప్రెన్ యాత్ర - అజ్ఞాని, రాకెవే, న్యూ జెర్సీ | 35 |
| దాహం - ఓట్ర ప్రకాష్ రావు | 39 |

<u>Pictures From TFAS Events (May - October 2018)</u>

| | |
|---|---|
| New Committee Oath Taking, Sangeetha Vibhavari | 20 |
| Summer Picnic | 22 |
| Isha Yoga for Beginners | 24 |
| Diwali Competitions (Sports & Cultural) | 26 |

Opinions expressed in this volume are those of the authors and not of TFAS.

# Global SuperAI Bootcamp



**5th Dec. 2018 Wednesday**

## Topic : SuperAI (Artificial Intelligence + Blockchain + Internet of Things)

**Time : 9.30 AM to 5 PM**

**Ticket Price $400**

**Tea/coffee, lunch, snacks and evening drinks are included.**

**Venue :** APA Hotel Woodbridge (Conveniently located : Within a 5-mile radius to local office buildings and Metropark Train station) 120 Wood Avenue South, Iselin, NJ 08830, USA. Tel (732) 494-6200.

**For inquired, please call :**
Praveen : (214) 226-4068
Vinayak : (408) 230-5066

"For Agenda and Registration details", go to www.globalsuperaiconference.com or Scan the below QR code using phone.

**Organizers : Blockchain USA LLC.** **www.blockchainusa.com**

# Telugu Fine Arts Society

## Board of Trustees : 2018 - 2020



Sudhaker Uppala
President


Ranga Madisetty
Vice President


Madhu Rachakulla
Secretary


Renu Tadepalli
Treasurer


Venu Yeluri
Cultural & IT Chair


Prameela Gopu
Cultural & IT Chair


Jyothi Gandi
Youth Chair


Damu Gedala
Membership Chair


Usha Darisipudi
Community Chair

## Advisory Board


Anand Paluri
Chair


Ram Kolluri
Member


Sudhakar Rayapudi
Member


Dr. Janani Krishna
Member


Hari Eppanapally
Member

## Telugu Jyothi

Vignana Kumar Utukuri
Editor




Telugu Fine Arts Society
తెలుగు కళా సమితి
తెలుగు కళా సమితి
Telugu Fine Arts Society
New Jersey
A 501 (c) Non Profit Org, Tax ID : 22-2534166, www.tfasnj.org
In Association with
WESTWOOD
ENTERTAINMENTS
Buy Tickets Online @
http://tfas.net or
http://sulekha.com/tfas2018
Deepavali
Celebrations
November 18th, Sunday - 2.00 PM to 10.00 PM
Venue : Plainfield High School, # 950 Park Avenue, Plainfield NJ 07060
Nikhil
Cine Actor
Prudhvi
Singer
Revanth
Indian Idol
Mounima
Singer(Bahubali Fame)
Lavanya Tripathi
Cine Actress
• Musical night from celebrity singers
• Game Shows
• Fashion Show
• Dance & Musical performances from Local talent
• Cultural Competition Awards
TICKETS
Bronze: $15 (Members)
$18 (Non-members)
$10 (Children)
$50 (Family of 4)
• Silver: $25 • Gold: $50
• Patron : $100
Buy tickets @ http://tfas.net
Various sponsorship packages are available.
digitalaya • +91 9246 578 478
Grand Sponsor
LION mortgage
Shopping
included in ticket price
Deepavali Vindu Bhojanam
5.30PM to 6.30PM
Prizes for Winners
Vendors are Welcome
For additional details contact:
Sudhaker Uppala 732 491 6503 • Ranga Madisetty 973 207 0132 • Madhu Rachakulla 913 220 9172 • Renu Tadepalli 848 248 7285
Ujwal Kasthala 510 709 6147 • Raj Allada 732 910 3230 • Vamsi Koppuravuri 732 429 4421 • Shyam Nalam 908 392 5436 • Kalyan Achanta 732 666 2556
Damu Gedala 856 577 7112 • Prameela Gopu 732 670 6575 • Venu Yeluri 908 397 7914 • Jyothi Gandi 732 208 9599 • Usha Darisipudi 732 718 4184
Supporters/Sponsors:
NATA
TANA
ATA
NATS
FTA
NEW YORK LIFE
Vadilal
America's largest Indian ice cream brand
MIRCHI
INDIAN HOMESTYLE CUISINE
LAKSAN
TECHNOLOGIES
Vynam
MOVERS.Com
For all your moving needs
Media Partners:
mana tv
TV5
TV9
GK TV
NTV
TELUGU NRI RADIO
YOYO TV

# రవీంద్రుని గీతాంజలి సౌరభాలు

యల్లాప్రగడ వేంకట మల్లేశ్వర రావు, హైదరాబాద్

సనాతనమైన హిందూ జీవన విధానంలో మానవునికి భగవంతునితో అనుబంధం లేని క్షణమే లేదు. పుట్టుక నుండి మరణం వరకు – అన్ని దశలలోనూ, అన్ని కాలాలలోనూ – భగవానుని స్మరణలేకుండా, ఉనికి లేకుండా మానవునకు జీవిత గమనమే లేదు. సాధ్యం కాదుకూడా. భగవంతుడులేడనే నాస్తికుడు కూడా, తన ప్రమేయంలేకుండానే శ్వాసిస్తున్నాడు, తన ప్రయత్నం లేకుండానే తీసుకొన్న ఆహారాన్ని జీర్ణంచేసుకొంటున్నాడు, ఆఖరికి తనకు తెలియకుండానే నిద్రలోనికి జారుకుంటున్నాడు. మరెన్నో కార్యక్రమాలు కాలానుగుణంగా, నిరంతరాయంగా అనాదిగా మానవుని ప్రమేయం ఏమాత్రం లేకుండానే జరిగిపోతున్నాయి. ప్రతి నిత్యం మన కళ్లెదుట కనబడుతున్న ఈ సత్యాలను తెలుసుకోవడానికి వేరే ఉపాయాలు, ఆధారాలు అవసరమా? లేనే లేదు. అంటే, ఈ సమస్త జగత్తునకు అంతర్లీనంగా ఆధారంగా భగవంతుడున్నాడనే అనుమానం కలుగుతోంది కదా. పొగ కనపడుతోందంటే నిప్పు ఉన్నదనే అనుమానం కలిగినట్టు. మరి ఆ నిప్పును – అంటే ఆ సత్యాన్ని – దర్శిస్తేనే లేదా అనుభవంలోకి తెచ్చుకొంటేనే ఆ అనుమానం సత్యమని ధృఢ మవుతుంది. మరి, తన చేష్టలద్వారా అనునిత్యం వ్యక్తమవుతూ, స్పష్టంగా ఇదిగో ఇతడే అని నిర్దిష్టంగా వ్యక్తం కాని భగవంతుడిని మన అనుభవంలోకి తెచ్చుకోవడం ఎలా ? ఇక్కడే మనకు వేదాలు, శాస్త్రాలు, పురాణాలు అవసరం అవుతాయి. మరైతే, ప్రతి మానవుడు తనకు తానుగా వీటిని అధ్యయనం చేసి, వాటిలో వివరించిన పద్ధతులను ఆచరించి, అనుభవంలోకి తెచ్చుకోవడం ఆచరణ సాధ్యంకాదు. మన భాగ్యం వల్ల, వేదాలను వాటి అనుబంధ శాస్త్రాలనే ప్రమాణంగా తీసుకొని జీవించి, పరమ సత్యాన్ని తమ అనుభవంలోకి తెచ్చుకొన్న ఎందరో ధన్యమూర్తులు మహనీయులు గురుమూర్తులు మన పుణ్యభూమిలో ఉద్భవించారు. ప్రాచీన కాలంలో ఆదిశంకరాచార్యులు, మధ్వాచార్యులు, రామానుజాచార్యులు, ఆధునిక కాలంలో రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, భగవాన్ రమణమహర్షి, కంచి పరమాచార్యులు, మొదలైన వారు అట్టి మహనీయులలో కొందరు మాత్రమే. ఇది ఒక పరంపరా ప్రవాహం. అనంతమైన ఈ గురు పరంపరా ప్రవాహంలో, ఆధునిక కాలంలో హిందూ సనాతన తాత్విక చింతనకు ప్రపంచ వ్యాప్తంగా ఒక సమున్నత స్థానాన్ని, గుర్తింపును సాధించినది స్వామి వివేకానందులవారు. ఆ విధంగా ప్రపంచ తాత్విక వేదిక మీద ఏర్పాటు చేసిన సనాతన సాంప్రదాయపు పునాదులపై విశ్వకవి రవీంద్రనాథ ఠాగూరు విశ్వవిధాత మందిరాన్ని నిర్మించి సర్వవ్యాపకుడైన భగవానుని తమ గీతాలతో అర్చన చేశారు. అదే 'గీతాంజలి'.

సనాతన సంప్రదాయంలో ముఖ్యంగా ప్రవృత్తి మార్గమని, నివృత్తి మార్గమని రెండు భిన్నమైన మార్గాలున్నాయి. ప్రవృత్తి మార్గంలో భగవానునికి ఒక మూర్తి రూపాన్ని ఏర్పరచుకొని, ఆ రూపంతో సాధకుడు తనకు ఒక అనుబంధాన్ని కొనసాగిస్తూ నవవిధ భక్తి మార్గాల ద్వారా పరమాత్మ తత్త్వాన్ని అనుభవంలోకి తెచ్చుకొనే ప్రయత్నం చేస్తాడు. ఈ విధానంలో మూర్తి లేదా విగ్రహం అతనికి ఆలంబన. నివృత్తి మార్గంలో సాధకుని భగవంతుడు పరిమితులు లేనివాడు, సర్వత్రా నిండివున్నవాడు. వేద శిఖరాలైన ఉపనిషత్తులు ఈ మార్గంలో పరమాత్మను అనుభవంలోకి తెచ్చుకొనే విధానాన్ని బోధిస్తున్నాయి. ఈ విధానంలో ఒక నియమిత ఆధారమేమీ లేదు, ఉన్నదే అపరిమితమైన స్వేచ్ఛ. వీచే గాలిలో, కాచే వెన్నెలలో, ప్రవహించే సెలయేళ్ళలో, జాలువారే జలపాతాల్లో, నినదించే పర్వతాలలో ఆ పరంధాముని ఉనికిని గుర్తించి ఆ ఆనంద ప్రవాహంలో తానూ ఒకడై సాధకుడూ తన్మయుమైపోతాడు.

రవీంద్రులు తమ కవితా పుష్పాలలో వివిధ రీతులలో ఆ పరమ చైతన్యపు ప్రకాశనాలను కీర్తిస్తూ, పాఠకులను కూడా భావనామేఘాలలో విహరించేలా చేశారు. వారి గీతాంజలి, చలం కొనియాడినట్లు, 'ఒక పరమాద్భుతం'. కబీర్ మహాత్ముని తత్త్వబోధ, రవీంద్రుల గీతాంజలికి ప్రేరణగా కనిపిస్తుంది. ఈ గీతాలలో పరమాత్మ శంఖు చక్రాలు, పీతాంబరాలు ధరించి కనబడడు. ఏనుగు తోలు కప్పుకొనే త్రిశూల ధారి కానరాడు.

శిఖిపింఛ మౌళి కాని, కోదండ రాముడు గాని, గజ ముఖుడు, షణ్ముఖుడు కాని గోచరం కారు. చిన్ని చిన్ని పాపలూ, ఏటిలో చేపలూ, మండు వేసవి లోని మలయమారుతం, వర్తమానాలు మోసుకొచ్చే చిరుజల్లులు, చల్లని స్పర్శ, వెచ్చని కన్నీరు, గాలి గుసగుసలు, ఇంకా ఎన్నెన్నో పాత్రధారులై విశ్వరూప విన్యాసాన్ని గేయాలై ఆలపిస్తాయి, అలరిస్తాయి. ప్రపంచ ఆధ్యాత్మిక సాహిత్యానికే మకుటాయమానమైన రవీంద్రుని గీతాంజలిలోని కొన్ని గీతాలను, వాటి పరిమళాలను ఆస్వాదిస్తూ విశ్వనాథుని అర్చనలో మనమూ పాలు పంచుకొందాం.

**Gitanjali – Song 1**

Thou hast made me endless, such is thy pleasure. This frail vessel thou emptiest again and again, and fillest it ever with fresh life.

This little flute of a reed thou hast carried over hills and dales, and hast breathed through it melodies eternally new.

At the immortal touch of thy hands my little heart loses its limits in joy and gives birth to utterance ineffable.

Thy infinite gifts come to me only on these very small hands of mine. Ages pass, and still thou pourest, and still there is room to fill.

Contd .. Next page

**తెలుగు అనువాదం – గీతం 1**

అనంతం చేశావు నన్ను
నీ ఆనందమలాంటిది
ఈ నాజూకు పాత్రని
మళ్ళీ మళ్ళీ రిక్తం చేస్తూ
సదా నవ్య జీవంతో నింపుతూ
ఈ చిన్ని వెదురు వేణువును
కొండలూ లోయల్లోకి తోడ్కొని
శాశ్వత నవ్య మధుర గానాల
ఊపిరులూదావు
నీ అమృత కర స్పర్శానందంతో
నా చిన్ని హృదయం
అవధులు కోల్పోతోంది
వర్ణాతీత స్వరాలు పుట్టిస్తోంది
అపారమైన నీ కానుకలు
నా చిట్టి చేతుల పైనే చేరుతాయి
యుగాలుగా కురిపిస్తోన్నా
ఇంకా వెలితి తీరడం లేదు

**విశ్లేషణ – వివరణ**

అనంతమూ ఏకమూ అయిన పరమాత్మ సదా పూర్ణ ఆనంద స్వరూపుడే. ఆ సర్వమూ అనంతమైన పరమాత్మలో భాగమైన జీవుడు కూడా సదా అనంతుడే. అయితే, భగవంతుని నుండి దూరమైన జీవుడు, క్షణకాలంలో చిటికిపోయే నీటి బుడగ వంటి అశాశ్వతమైన, అతి కోమలైన జీవితాన్ని గడుపుతున్నాడు.

ఇలాంటి శరీరమనే నాజూకైన పాత్రలో జీవుడు మరలా మరలా మరణిస్తూ, తిరిగి తిరిగి జన్మించేలా చేయడమే భగవానునికి ఆనందం. అయితే, జీవుడిని దేవుడు ఎన్నడూ వదలి వేయలేదు. జీవితపు అన్ని ఔన్నత్యాలలోనూ, న్యూనతలలోనూ జీవునికి పరమాత్మ తోడుగానే ఉన్నాడు. ఆనంద శిఖరాలను ఎక్కినపుడూ అతడు వెంటనుండి ప్రోత్సహిస్తున్నాడు, విషాదపు అగాధాలలో పడి పోయినప్పుడూ తోడై ఓదార్పునిస్తూనే ఉన్నాడు.

జీవితపు ప్రతి క్షణంలోనూ, పరమాత్మ ఉనికిని గమనిస్తూ, అతని చేయి పట్టుకు నడచిననాడు, జీవునికి పరిమితులేమీ ఉండవు. అపుడా హృదయం ఆనంద తరంగాలలో తేలియాడి, అంతకుముందెన్నడూ ఎవరికీ తెలియని వింత వింత రాగాలు ఆలపిస్తుంది.

కానీ అలా చేయకుండా, తనని అనంతునిగా అపరిమితునిగా చేయగలిగిన భగవంతుడిని, చిన్ని చిన్ని కోరికలు కోరితే అతడేమీ చిన్నబుచ్చుకోకుండా అడిగిన దానికి మించే అనుగ్రహిస్తాడు. కానీ, ఈ చిన్ని కోరికలు ఎన్నో, ఎన్ని జన్మలనుండో, ఎన్నో యుగాలుగా విసుగూ విరామంలేకుండా పరమాత్మ తీరుస్తూనే ఉన్నా, ఇంకా ఇంకా ఎన్నెన్నో కోరికలు ప్రవాహంలా పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఆ వెలితి అలాగే ఉండిపోతోంది. ఎన్నటికీ తీరని ఆ వెలితికి ముగింపు పలకమంటున్నాడు రవీంద్రుడు.

ఈ చిన్న గీతంలో రవీంద్రులు మానవ సహజ నైజాన్ని ఎత్తి చూపుతూ, తన మూలాన్ని అన్వేషించి తెలుసుకోడానికి ఏమి చేయాలో చెప్పే ప్రయత్నం చేశారు. నీ అసలు స్వరూపం అపరిమితమైనదీ, అవధులు లేనిదీ. అయితే భ్రాంతివల్ల, జనన మరణ చక్రంలో పరిభ్రమిస్తూ, నీకు నీవే పరిమితులు విధించుకొంటూ బతుకు వెళ్ళదీస్తున్నావు. ఎన్నాళ్ళుంటుదో, ఎపుడు రాలిపోతుందో తెలియని, శాశ్వతం కాని శరీరం నీవనుకుంటూ, సుఖః దుఃఖాల సుడులలో మునిగితేలుతున్నావు. కాని, పరమాత్మ నిన్నెన్నడూ విడిచిలేదు. అన్ని కాలాలలో నీ నీడలా వెన్నంటే ఉన్నాడనే సత్యాన్ని గ్రహించి, ఆతని చేతినందుకుంటే అవ్యయమైన అపరిమితమైన ఆనంద స్వరూపం నీవేననే పరమతత్త్వం నీకు అవగతమౌతుంది. అలాకాకుండా, ఎన్నెన్నో కోరికలతో ఎన్ని యుగాలుగా ఎన్ని జన్మలు వృథాగా గడిపావో! అనంతుడైన ఆ పరమాత్ముడిని కోరదగిన కోర్కెలా అవి! కోర్కెలు తీరేకొద్దీ మరెన్నో సిద్ధమై ఉంటున్నాయి. ఆ వెలితి ఎప్పటికీ తీరనిదే. కాబట్టి, పరమాత్మ ఉనికిని గ్రహించి, ఆతని చేయందుకొనే ప్రయత్నం చేయమంటారు రవీంద్రులు.

ఇదీ క్లుప్తంగా ఈ గీతంలో రవీంద్రనాథ్ ఠాగూరు మనకిచ్చిన సందేశం. మరో గీతం గురించి మరో సారి.



## దీపావళి కవితల పోటీలలో మొదటి బహుమతి గ్రహీత

# ఆంధ్రమ్మ వందనాలు నీకు

బోగా మనోహర, ఎడిసన్, న్యూజెర్సీ

ఆంధ్రమ్మ వందనాలు నీకు
శతకోటి వందనాలు
పొట్టిశ్రీరాములు, ప్రకాశం పంతుళ్ళ
త్యాగ ఫలము నీవు
ఆంధ్రమ్మ వందనాలు నీకు
శతకోటి వందనాలు||

అమరావతీ శిల్ప కళా
సంస్కృతీ నిలయమై – వేదాల సారమై
భరత నాట్యం, కూచిపూడి కళలకి పుట్టినిల్లై
రాయలు మెచ్చిన తెలుగు భాషకి
బావుటా ఎగురవేశావు
ఆంధ్రమ్మ వందనాలు నీకు
శతకోటి వందనాలు||

పల్లెటూరి సోయగాలు పట్టుపంచెల హుందాలు
కృష్ణమ్మ  వరవళ్ళు
కోనసీమ కొబ్బరాకుటందాలు
పైరు పచ్చల పలకరింపులు
ఆంధ్రమ్మ వందనాలు నీకు
శతకోటి వందనాలు||

వరిపంటలు సిరులు పండించ
దాన్యలక్ష్ములు జోడెద్దుల బారులు తీరి
రైతన్న ఇంటికి నడవగా
సంక్రాంతి  సంబరాలు
అంబరాలై నీ వాకిట ముగ్గులై
పత్తి మాగాణీలు బంగారు భూములై
వెన్నముద్దలల్లె విరియంగా
ఆంధ్రమ్మ వందనాలు నీకు
శతకోటి వందనాలు||

కోటి భగవంతుళ్ళ కొంగు బంగారమై
బెజవాడ కనక దుర్గమ్మ కొండ పైన
కొలువు తీరింది
చేనేత వస్త్ర మాలక్ష్మి
నడయాడంగా
ఆంధ్రమ్మ పైట కొంగుగా
భరత మాత పతాకమై
నింగిలోన రెపరెపలాడగా
జేజేలు పలికేము
ఆంధ్రమ్మ వందనాలు నీకు
శతకోటి వందనాలు||

ఘాటు రుచులలో దీటు నీకెవ్వరు?
గుంటూరు ఘాటు మిర్చి
ఆంధ్ర మాత – గోంగూర పచ్చడి
ఊరించే ఊరగాయ
నోరూరించే పులిహోర
అరిసెలు చక్కిలాలు
రారాజు వంకాయ – దప్పళం పప్పు
నేతి గారెలు – వడలు
అప్పడం – వడియాలు
పసందైన విందుభోజనం
అతిధుల ఆతిధ్యమివ్వ
అన్న దాతా సుఖీభవ
అని కొనియాడంగా
నీ నీడలో బ్రతుకు పండించే
హాలికులమై నీ బిడ్డలమై
జై అంటూ జై కొట్టేము
ఆంధ్రమ్మ వందనాలు నీకు
శతకోటి వందనాలు||

**With Best Compliments from**

## Dr. Mohan Patalolla & Family



---

**With Best Compliments from**



# Father's Day

## నోరి రాధిక, టల్లహాసీ, ఫ్లొరిడా

సాగర్ కి కోపం ముంచుకొచ్చేస్తోంది. ఫోను మోగుతుందేమో అన్న ఆశతో చెవులు రిక్కించి వింటున్నాడు. తన అత్యాశే కానీ అవతలి వాళ్ళు ఫోను చేస్తేనే కదా అది మోగేది. దొరగారు, దొరసానీను, వాళ్ళకి తీరికేం వుంటుంది తనకి ఫోను చేయటానికి? ఎంతసేపు వాళ్ళ పనులే వాళ్ళకి గుర్తుంటాయి, కానీ నాన్న ఇంట్లో ఒక్కడూ వున్నాడు, కాలు నొప్పితో కదలటానికి కూడా లేదు, అమ్మ కూడా సమయానికి వూళ్ళో లేదు, పాపం, ఒక్కడూ ఎలా వున్నాడో అన్న ఆలోచన కొంచెం అన్నా వుందా వాళ్ళకి అనుకున్నాడు కక్షగా మనసులో. కోపం రగులుతూనే వుంది. ఆలోచనల మంటలు రేగుతూనేవున్నాయి.

తను మాత్రం ఈ స్వార్థపరుల కోసం ఎంత కష్టపడ్డాడు? రాత్రింబగళ్లు తేడా లేకుండా గానుగెద్దులాగా బండచాకిరీ చేసాడు. పగలంతా కన్సల్టింగ్ జాబ్ చేస్తూ రాత్రిళ్ళు వూళ్ళో వున్న యూనివర్సిటీలో పాఠాలు చెప్పేవాడు. రెండేళ్ల క్రితం వరకు అలా రెండు జాబ్ లు చేస్తూనేవున్నాడు. మరి లేకపోతే ఇద్దరూ ఒకేసారి చదువుకి వచ్చారు. ఒకేసారి మెడిసన్ లో చేరారు. వాళ్ళ చదువులకి, వాటికి అంత డబ్బు ఒకేసారి ఎలా వచ్చిందనుకున్నారు? ఒక్క చదువేనా? ఎన్ని రకాల ఖర్చులు? అసలు పిల్లలంటే ఎన్ని రకాల ఖర్చులుంటాయి? ఎంత స్కాలర్ షిప్పులు వచ్చినా పెద్ద చదువులు, అందులోనూ బయట వూళ్ళలో చదువులు అంటే మాటలా? ఈ విషయం కొంచెం అన్నా అవగాహన వుందా వాళ్ళకి?

ఇంక వాళ్ళ పెంపకం సంగతికొస్తే కవల పిల్లలవటం వల్ల ఏ పనైనా సరే, ఇద్దరికీ ఒకేసారి చేయాల్సి వచ్చేది. పాలు పట్టడం, స్నానం చేయించటం, అన్నం తినిపించడం, నిద్ర పుచ్చటం, ఆఖరికి డైపర్లు మార్చటం వరకు అన్నీ ఇద్దరికీ ఒకేసారి చేయాల్సివచ్చేది. తను, సుశీల ఎంత కష్టపడ్డారు? ఇంక బయట యాక్టివిటీల సంగతికొస్తే చెప్పనే అక్కరలేదు. సాయంత్రాలు, శని, ఆది వారాలు ఎప్పుడూ తను, సుశీల రోడ్డు మీదే వుండేవాళ్ళు వాళ్ళని ఎక్కడో అక్కడికి తీసుకెళ్తూ. మ్యూజిక్, డేన్స్, స్విమ్మింగ్, సాకర్, టెన్నిస్, కరాటే, ఏరోబిక్స్, బేస్ బాల్, బాస్కెట్ బాల్, అబ్బా, ఒకటా, రెండా, ఎన్ని యాక్టివిటీసుండేవి వాళ్ళకి? వీటన్నిటికీ తోడు అస్తమాను ఏదో ఒకదానికి ఎక్కడో అక్కడ రిహార్సల్స్ వుంటూనే వుండేవి. అప్పుడప్పుడు బయట వూళ్ళకి కూడా తీసుకువెళ్లాల్సివచ్చేది. తనకి, సుశీలకి తిండి తినటానికి, నిద్ర పోవటానికి కూడా టైము ఉండేది కాదు. తిండి, నిద్ర ఏమిటి, అసలు ఊపిరి తీసుకోటానికి కూడా తీరిక వుండేది కాదు. అలా నిద్రాహారాలు లేకుండా రాత్రింబగళ్లు కష్టపడి వాళ్ళని పెంచి పెద్ద చేసి, విద్యాబుద్ధులు నేర్పించి, ఇంతవాళ్లని చేస్తే ఇవాళ నాన్నకి సుస్తీగా వుంటే కాస్త ఫోను చేసి ఎలా వున్నావు అని అడగటానికి కూడా వాళ్ళకి తీరిక లేదు. కోపంగా అనుకున్నాడు సాగర్.

ఆలోచించినకొద్దీ ఒళ్ళు మండిపోతోంది అతనికి. కవలలు పుట్టారని తను, సుశీల ఎంత ఆనందించారు? అందులోనూ ఆడపిల్ల, మగపిల్లాడు అని, తమ ఫేమిలీ పూర్తి అయిందని ఇంకా ఎక్కువ సంతోషించారు. విద్య, వినయ్ అని పేరు పెట్టుకుని నిజంగానే ఆ విద్య, వినయాలు రెండూ తమ ఇంటికి వచ్చాయని మురిసి ముప్పందం అయ్యారు. కానీ విద్య అయితే వచ్చింది కానీ ఈ గర్విష్టులకి వినయం ఎక్కడ వుంది? ఎంత వెదికినా ఏ కోశానా తనకైతే ఎక్కడా కనిపించటం లేదు. ఇంకా మెడిసన్ పూర్తవటానికి ఇంకో ఏడాది టైము వుంది. ఆ తర్వాత ఇంకా రెసిడెన్సీ చేయాలి. ఆ తర్వాత కానీ అసలైన సంపాదన మొదలవదు. కానీ గాడిదలు, అప్పుడే మిలియనీర్లు అయిపోయాను అనుకుంటున్నారు కాబోలు. పొగరుతో కళ్ళు మూసుకుపోయాయనుకుంటాను. కొవ్వొత్తిలాగా తమ కోసం అనుక్షణం కాలి, కరిగిపోయిన తల్లితండ్రులు ఇప్పుడు కనిపించటం లేదు కళ్ళకి. ఇలా ఆలోచిస్తున్న కొద్దీ కోపం, రోషంతో అతని ఒళ్ళు భగ్గుమంటోంది.

ఒక్కక్షణం సుశీల గుర్తొచ్చింది. పాపం, ఒంటరిగా ఎప్పుడూ ఎక్కడికీ వెళ్ళదు. వాళ్ళ అన్నయ్య కూతురి పెళ్లి అని కేలిఫోర్నియా వెళ్ళింది. సమయానికి ఆఫీసులో అర్జెంట్ పని ముంచుకు రాకపోతే తను కూడా పెళ్లి సమయానికి తప్పకుండా వెళ్ళేవాడు. సొంత అన్నయ్య ఇంట్లో జరుగుతున్న మొదటి పెళ్లి. అందులోనూ ఆడపిల్ల పెళ్లి. బోలెడన్ని పనులుంటాయి. అందుకే సహాయానికి కనీసం ఒక నెలన్నా వుండమని తనే బలవంతం చేసి పంపించాడు. కానీ తను వెళ్లిన వెంటనే ఇదుగో, తనకీ గతి పట్టింది. బాత్రూం లో కాలు జారి పడటం వలన కాలు పాదం దగ్గర ఫ్రాక్చర్ అయ్యింది. కాలికి పెద్ద కట్టు అదీ, కదలటం కూడా కష్టంగా వుంది.

ఈ విషయం తెలిస్తే పెళ్లి పనులు అని కూడా చూడకుండా సుశీల వెంటనే వచ్చేస్తుంది. అందుకే తనకి చెప్పలేదు. పాపం, పెళ్లి అని వెళ్లక వెళ్లక వెళ్ళింది. అంతదూరం అస్తమాను వెళ్ళదు కదా! ఉండనీలే అక్కడ. ఇప్పుడిక వచ్చి మాత్రం ఏం చేయాలి? తను ఎలాగో మేనేజ్ చేస్తున్నాడు కదా! తను చేసి ఫ్రీజర్ లో పెట్టిన వంటలు ఎటూ వుండనే వున్నాయి. కొంచెం కష్టమైనా ఎలాగో తను అడ్జస్ట్ అయిపోతే త్వరలోనే తను వచ్చేస్తుంది. తనకి చెప్పలేదని పెద్ద గొడవ చేస్తుంది. అయినా అప్పటికి తన కట్టు కూడా విప్పేస్తారు. కానీ ఈ పిల్లలు? చదువుకి ఆటంకం అని అసలు తనే వెంటనే చెప్పలేదు. ఒక వీకెండ్ మాములుగా ఇంటికి వస్తే కాలికి కట్టు, ఫ్రాక్చర్ ఇవన్నీ తెలిసి బాధపడ్డారు. అయినా ఏం చేయగలరు? చదువు, పరీక్షలని తనే పంపించేశాడు. కానీ ఆ తర్వాత కాస్త ఫోను చేయటానికి అడ్డం ఏముంది? అందులో ఇవాళ స్పెషల్ రోజు కూడా కదా! ఒక్కసారి ఫోను చేసి హలో నాన్నా ఎలా వున్నావు అని అడిగితే నోటి ముత్యాలు రాలిపోతాయా?

ఆలోచనల వేడిలో అతలాకుతలమవుతున్న సాగర్ ఫోను మోగటం గమనించలేదు. పొద్దుటి నుండీ మనసంతా కోపం, ఆశాభంగాలతో కుస్తీ పడుతోంది. ఫోను దగ్గర పెట్టుకోవటం మర్చిపోయాడు తను. మెల్లిగా కుంటుకుంటూ వెళ్లి అందుకునేంతలో ఫోను ఆగిపోయింది. కాలర్ ఐ డి లో నెంబరు చూస్తే ఇండియా నెంబరు. ఇండియా నుండి తమ్ముడు చేసాడు. ఇప్పుడున్న చికాకులో తమ్ముడితో మాట్లాడదామన్న ఉత్సాహం ఎంతమాత్రమూ లేకపోయినా అప్రయత్నంగా నెంబరు కలిపి ఒక్క పది నిముషాలు మాట్లాడి ఫోను పెట్టేసాడు. అసలే చికాకుగా వున్న మనసు ఇంకొంచెం ఎక్కువ అశాంతిలో మునిగింది. తండ్రికి ఒంట్లో అంత బాగాలేదుట. మతిమరుపు బాగా ఎక్కువైందిట. అప్పుడప్పుడు అసందర్భంగా మాట్లాడతారుట. తమ్ముడు గొడవ పెడుతున్నాడు. అయినా ఆయనకు ఇప్పుడు ఇంచుమించు 80 ఏళ్ళు. ఈ వయసులో ఒంట్లో కొంచెం నలత చేయటం, కొంచెం మతిమరుపు రావటం చాలా సహజం. దీనికింత హంగామా ఎందుకు చేస్తున్నాడు తమ్ముడు? అనవసర వ్యూహాగానాలతో ఇంత రభసలెందుకు చేస్తున్నాడు? వెధవ గొడవ, వీడును. పొద్దుటి నుండీ పడుతున్న మనస్తాపానికి ఇప్పుడు కోపం, విసుగు, తమ్ముడి మీద చికాకు అన్ని తోడయ్యాయి. మెల్లిగా రిక్లైనర్ లో కాలు ఎత్తుగా పెట్టుకుని వెనక్కి వాలాడు.

పరాకుగా వున్న సాగర్ ఏదో ఆలోచన రాగానే ఒక్కసారి ఎవరో ఛెళ్ళున కొట్టినట్లు వులిక్కిపడ్డాడు. ఎవరో తట్టి లేపినట్లు రిక్లైనర్ లో లేచి కూర్చున్నాడు. విద్య, వినయ్ తనకి ఫోన్లు చేసి కుశలం అడగలేదని తను ఇంతగా బాధపడుతున్నాడు. మరి తను? తనేం చేసాడు తన తండ్రికి? వృద్ధాప్యంలో తల్లితండ్రుల్ని కనీసం చూడటానికన్నా వెళ్ళాలన్న జ్ఞానం తనకి లేకపోయింది. దూరాన ఇండియాలో వున్నాడన్న వంక దొరికింది తనకి. కనీసం ఫోను చేసి మాట్లాడటానికి ఏమైంది? పిల్లల చదువులు, వాళ్ళ విజిట్ లు, తన ఆఫీసు ప్రాజెక్ట్ లు, తన సోషల్ కమిట్ మెంట్లు, ఇలా ఏదో ఒక కుంటి సాకు తనకి ఎప్పుడూ వుండనే వుండేది. కాస్త ఫోనులో మాట్లాడటానికి కూడా టైమే దొరకలేదా తనకి? పాపం, తనమీదే ప్రాణాలు పెట్టుకున్న తండ్రి ఈ వృద్ధాప్యంలో తనతో మాట్లాడటం కోసం కనీసం తను ఫోనన్నా చేస్తాడని ఎంత ఎదురుచూసాడో! ఆయనకి ఇప్పుడొచ్చిన ఆ మతిమరుపుకి అసలు చాలా వరకు తనే కారణం. తన గొంతు వినటం కోసం ఎదురు చూడటం లోనే ఆయన కళ్ళు కాయలు కాచి, వున్న మతి అంతా చెల్లాచెదురైపోయింది. ఇప్పుడు విద్య, వినయ్ లు స్వార్థపరులని తను అనుకుంటున్నాడు. కానీ మరి తను? తనేమన్నా తక్కువా? చిన్నప్పటి నుండీ తను స్వార్థపరుడే! ఇంటికి పెద్ద కొడుకైనా కూడా తనెప్పుడూ ఇంటి బాధ్యతలని పట్టించుకోలేదు. చెల్లెలికి సంబంధాలు చూస్తున్నపుడు అమెరికా అవకాశం వచ్చిందని బాధ్యతలన్నిటినీ దులపరించుకొని అమెరికా ఎగిరి వచ్చేసాడు. ఆ తర్వాత చెల్లెలి పెళ్లి కుదిరినప్పుడు కూడా ఒక్కగానొక్క చెల్లెలు అని రెక్కలు కట్టుకుని ఏమి వాలలేదు. కవలలు, చంటిపిల్లలు, ప్రయాణం కష్టం అని డబ్బు మాత్రం పంపి చేతులు దులిపేసుకున్నాడు. ఆతర్వాత కూడా ఎప్పుడెళ్ళినా పిల్లలకి ఇక్కడ పడదు, సుస్తీ చేస్తుంది అంటూ చుట్టంచూపులాగా కొన్ని రోజులు మాత్రం ముళ్ళమీద వున్నట్లు వుండి మళ్ళీ అమెరికా తిరిగి వచ్చేసేవాడు. ఆతర్వాత కూడా తల్లితండ్రులను చూసుకోవటానికి తమ్ముడున్నాడు కదా అని వాళ్ళ బాధ్యతలని మనస్ఫూర్తిగా తనెప్పుడూ పట్టించుకోలేదు. అంతేకాదు. వాళ్ళ పట్ల ఏమాత్రం ఆప్యాయతగా ప్రవర్తించలేదు. ఎంత కాఠిన్యాన్ని చూపించాడో తనకి ఇప్పుడు తెలిసొస్తోంది. కాస్త కాలు ఫ్రాక్చర్ కే పిల్లలు తనని పరామర్శించలేదని తాను మనసింత చిన్నపుచ్చుకుంటున్నాడు. మరి తను అమ్మని, నాన్నని మనసారా పలకరించి ఎన్ని రోజులైంది? వాళ్ళెంత బాధపడివుంటారో! బయటికి ఎవరితోనూ చెప్పుకోలేక దిగుళ్లన్నీమనసులోనే దాచేసి, మౌనంగా బాధలని దిగమింగి, ఇదిగో, ఇలా మతి చెడగొట్టుకున్నారు. దానికి పూర్తిగా తనే కారణం. తనవల్ల ఇంత తప్పు జరిగినా నలుగురిలో తనని ఎప్పుడూ బయట పడేసి నవ్వులపాలు చెయ్యలేదు. నయం, ఇప్పటికన్నా తన కళ్ళు తెరుచుకున్నాయి. కాలుకి ఈ కట్టు అది విప్పి కొంచెం సరిగ్గా నడవటం మొదలైన తర్వాత వెంటనే ఇండియా వెళ్లి ఒక్కసారి అమ్మని, నాన్నని చూసి రావాలి. మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాడు సాగర్.

అసలు వెంటనే ఫోను చేసి అమ్మ, నాన్నతో మాట్లాడాలను కున్నాడు. కానీ వాళ్ళ నిద్ర సమయం అయిపోయిందని మనసు మార్చుకున్నాడు.

తను చేసిన తప్పుకి సిగ్గు, బాధగా వున్నా ఇండియా వెళ్ళాలన్న నిర్ణయం తీసుకున్న తర్వాత ఇప్పుడు అతని మనసులోని అలజడి తగ్గి కాస్త శాంతి గా వుంది. పిల్లల మీద కోపం కూడా కొంచెం తగ్గింది. దానితో మరిచిపోయిన ఆకలి గుర్తొచ్చింది. భోజనం చేద్దామని చేతులు కడుక్కోవటానికి బాత్రూం లోకి వెళ్లి బయటకు వచ్చేసరికి డైనింగ్ టేబిల్ మీద అతను ఆశ్చర్యపోయేలా రకరకాల వంటకాలన్నీ చక్కగా సద్ది కనిపించాయి. ఒక్కక్షణం మతి పోయింది సాగర్ కి. ఏమిటి ఈ మాయాబజార్ అని అతను ఆశ్చర్యంగా చూస్తూ నిలబడిపోయాడు. ఏం ఆలోచించటానికీ బుర్ర పనిచేయడంలేదు. ఇంతలో 'హేపీ ఫాదర్స్ డే' అంటూ విద్య, వినయ్ ఎక్కడి నుండి వచ్చారో, వెనక నుండి చెరో వైపు వచ్చి సాగర్ ని గట్టిగా కౌగలించుకున్నారు. సాగర్ ఒక్కసారి వులిక్కిపడ్డాడు. ఆశ్చర్యం, సంతోషాలతో తబ్బిబ్బయ్యాడు. "మీరిద్దరూ .......ఇలా.......సడన్ గా......." అతను ఇంకా ఏదో అనేలోపే "ఇవాళ ఫాదర్స్ డే కదా, మీరు మాకోసం ఎదురు చూస్తూవుంటారని మాకు తెలుసు. అందుకే మీకిష్టమైన ఐటమ్స్ అన్నీ పాక్ చేయించుకుని మీకు సర్ప్రైజు ఇద్దామని డ్రైవు చేసుకుంటూ వచ్చేసాం" అంది విద్య తాము తీసుకొచ్చిన ఐటమ్స్ అన్నీ ప్లేట్లలో సద్దుతూ. గుత్తివంకాయ కూర,

మామిడికాయ పప్పు, అల్లం పచ్చడి, సాంబారు, పులిహోర, మిరపకాయ బజ్జిలు, బాదం బర్ఫీ, గడ్డ పెరుగు, ఐటమ్స్ అన్నీ నోరూరిస్తున్నాయి. సాగర్ ఇంకా ఆశ్చర్యం లోంచి తేరుకోలేదు. మెల్లిగా అందరూ తినటం మొదలెట్టారు. "మీ కాలెలా వుంది నాన్నా! నొప్పేమీ లేదుగా" సాగర్ కాలివైపు చూస్తూ అడిగాడు వినయ్. 'అవును, కాలు ఎలా వుంది నాన్నా' అంది విద్య కూడా ఆదుర్దాగా. వాళ్ళ ఆదుర్దాకి, ప్రేమకి సాగర్ కళ్ళు చెమర్చాయి. "నొప్పేమీ లేదు. ఈ వీక్ లో మళ్ళీ డాక్టర్ ని చూస్తాను. లాస్ట్ టైము చూసినపుడు అంతా బాగానే వుందని చెప్పాడు" అన్నాడు మెల్లిగా తల వంచుకుని.

అతను సర్ప్రైజ్ లోంచి తేరుకున్నాడు కానీ వుదయం నుండీ విద్య, వినయ్ ల గురించి తన ఆలోచనలకి అతనికి చాలా గిల్టీగా వుంది. తన పిల్లలు చాలా మంచివాళ్ళు. ఊపిరి సలపని చదువులో కూడా వాళ్ళు తన గురించి కొంచెం కూడా మర్చిపోలేదు. తనకి సర్ప్రైజ్ ఇవ్వటం కోసం చాలా తాపత్రయపడ్డారు. ఖర్చు పెట్టారు. శ్రమ పడ్డారు. కష్టపడి డ్రైవు చేసుకుంటూ వచ్చారు. కానీ తను? తన తల్లితండ్రుల కోసం తనేం చేసాడు? ఏదో ఒక వంక చెప్పి వాళ్ళ గురించి పూర్తిగా మర్చిపోయాడు. స్వార్థపరులు తన పిల్లలు కాదు. తను, తనే పెద్ద స్వార్థపరుడు. అంతేకాదు, కృతఘ్నుడు కూడా. పిల్లల వున్నతి వెనక తల్లితండ్రుల త్యాగాలు ఎన్నో వుంటాయన్న సత్యం ఇద్దరు పిల్లల తండ్రి అయిన తను తన వంతు వచ్చేసరికి చాలా కన్వీనియంట్ గా మర్చిపోయాడు. కానీ తన పిల్లలు మాత్రం గుర్తు పెట్టుకోవాలని కోరుకున్నాడు. మర్చిపోయారేమో అని భయపడ్డాడు. ఎక్కడ మర్చిపోతారేమో అని ఆందోళన చెందాడు. కానీ వాళ్ళు తమ సత్ప్రవర్తనతో తనకంటే ఎన్నోరెట్లు మంచివాళ్ళని ఋజువుచేశారు. పూజ కొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డలు అంటారు, ఖచ్చితంగా తన తల్లితండ్రుల కంటే తను మంచి దానం చేసాడు.

ఆలోచనలలో మునిగిన సాగర్ "నాన్నా, ఏమిటి ఆలోచిస్తున్నారు?" అన్న వినయ్ మాటలతో ఈలోకంలోకి వచ్చాడు. "మిరపకాయ బజ్జిలు చాలా బాగున్నాయి. ఇంకొన్ని తినండి నాన్నా, మీకిష్టం కదా" అంటోంది విద్య. సాగర్ కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. వాళ్ళకి కనిపించకుండా చప్పున ముఖం దించుకున్నాడు. తన భావాలు వాళ్ళకి తెలీకుండా తనని తాను సంబాళించుకుంటూ "తింటున్నాను. అది సరే, నా కాలు నయం అయిన తర్వాత ఒక్కసారి ఇండియా వెళదామనుకుంటున్నాను" అన్నాడు. ఏమీ అర్థం కానట్లు చూస్తున్న విద్య, వినయ్ లతో "తాత, బామ్మ పెద్దవారయ్యారు. ఒక్కసారి వెళ్లి చూసొద్దామనుకుంటున్నాను" అన్నాడు పిల్లలిద్దరితో.

"ఒ కె నాన్నా, కాలు మాత్రం జాగ్రత్త" అన్నాడు వినయ్. "ఇండియాలో నీళ్లు మాత్రం బాటిల్డ్ వాటర్ తప్ప వేరేదేదీ తాగద్దు నాన్నా" అంది విద్య. "అలాగే, అలాగే, చాలా జాగ్రత్తగా వుంటాను. నా గురించి వర్రీ అవకండి" అన్నాడు సాగర్. ఇండియాకి ఏ ఎయిర్ లైన్స్ లో వెళ్ళాలో, ఎన్ని రోజులు వుండాలో, అక్కడ ఏమేమి చెయ్యాలో, తల్లితండ్రుల్ని ఎక్కడెక్కడ తిప్పాలో, వాళ్ళతో ఏమేమి కబుర్లు చెప్పాలో అతను ప్లాను చేసుకోవటం అప్పటికే మొదలెట్టేసాడు.


Allstate.
You're in good hands.

**Venkat Malladi**
Agency Owner
Astute Financial Services, LLC

**Allstate Insurance Company**
123 Morris Street
Morristown, NJ 07960

Office 9736319700
Cell 7322667983
Fax 9735389022
venkatmalladi@allstate.com
www.allstate.com/venkatmalladi



**Your trusted Allstate advisor**

With Best Wishes from

# Dr. Satyaveni Rao
# &
# Late Dr. Srinivasa K Rao



# Nature's Paradise – Iceland

Hello friends, this is Gandi Karthik (గండి కార్తిక్), studying 7th grade in John Adams middle school, Edison, Nj

I would like to share my experience about my summer vacation's trip to Iceland!

At first, I didn't really know much about Iceland. I thought it was like going to California, where it is hot, nice weather etc. I told my friends casually that we were going to Iceland. They told me how beautiful it is. So I thought, this might be one of the best trips I've had! I couldn't wait for this summer vacation.

My dad wanted me to research a bit on Iceland before we go. To my surprise, the videos of Iceland and its attractions were amazing! The waterfalls, volcanoes, the blue lagoons, mountains and more.

I will explain more about that later.

Much awaited day has arrived, our family with 2 other families started for Iceland trip! Glad I had friends with me otherwise flight was boring. I put on a light jacket and got off the airplane. Once I stepped out of the plane, it was so cold! Whoever is going to Iceland, please bring a thick jacket! It's so much of rain on and off! So, be prepared!

We stayed in a beautiful apartment. All our rooms are close and we hung out on the nights after the day trips of sightseeing was done! It was always the best part of the tours to hang out with friends!

Now, we were all set to go to one of the attractions of our trip: Blue Lagoon. It was very cold weather and natural hot water coming out of earth, It is so cool! Staying out doors in aqua blue hot water, is amazing!

I was playing, and swimming with my friends. I was lucky to be there and enjoyed a lot! If you go to Iceland, don't miss out Blue Lagoon.

Fun Fact: did you know that blue lagoon water is mineral rich and healthy for your skin?

Next attraction we went to was, Glaciers and Icebergs. Far from my tour bus, saw southern Iceland Glaciers, when we reached there, we got on to a truck and once we got into water, the truck became boat!

We were all given life jackets, soon after we saw blue icebergs. We took so many pictures and enjoyed it.

These icebergs formed for many years! Actually centuries!

Fun facts: Glacier ice is the largest reservoir of fresh water on the planet, storing an estimated 75 percent of the world's supply.

Do you know why Icebergs are blue? Because the red (long wavelengths) part of white light is absorbed by ice and the blue (short wavelengths) light is transmitted and scattered.


Another day, we were heading to visit other attractions like Geysers. We went to see a small place with hot bubbling water! On the earth's surface! We were waiting for the geyser to arouse. All of a sudden, a fountain of water coming out of earth! It was unpredictable! We were ready with cameras to capture the fountain of water. We touched a stream of water (in the safe areas) and it was hot.

Fun fact: Geysers and hot springs are generally found in regions of young volcanic activity.

There are plenty of other attractions like Kerid Crater, bountiful water falls, mountains and landscapes, beaches named "Black Sand Beach" and the "Diamond Beach".

We did many other fun things like, eating ice cream in a local farm, feed horses, and more. We concluded the trip by going to Reykjavik down town, eating dinner with our friends.

I enjoyed Iceland trip so much and you should go there to experience!






**With Best Compliments from**



**Ram & Girija Kolluri**

---

**With Best Compliments from**



**Eppanapally Family**

# ఏకాత్మగ బలుకుటయే

**సుప్రభ, మారిస్ టౌన్, న్యూజెర్సీ**

పరభాషా వ్యామోహం వలదమ్మా వలదు
పరకాంతా వ్యామోహం వలదయ్యా వలదు
పరదేశపు సంస్కృతిపై పడకయ్యా మోజు
పరసంస్కృతి బానిసగా మనకయ్యా నీవు

పరమతసహనం బాగేలే యెల్లరకు
పరమత దౌష్ట్యం అడ్డుటయే ధర్మమగు
వెరపెఱుఁగని ధీరత్వముతో నిల్వఁదగు
చురుకుదనంతో ముందఱకే సాగనగు

మన చరితను పాఠముగాఁ జదువఁదగు
మనదేశము ఘనతేమో యెఱుఁగదగు.
మనసందున నిలిచేనా తెలియనిది
మనదంచును దలఁచేమా పట్టనిది

మనదేశం మనజెండా మన ధర్మం
అనునిత్యం నిలుపుటయే గుండెల్లో
క్షణమైనను మరువరాదు నేర్చిన పాఠం
కనుమూసిన నేమఱుపునఁ గలుగువినాశం

క్షణక్షణమును మౌనివరుల వాక్యాలే
గణగణమని మ్రోగనెదల గంటలుగా
అణువణువున నిండవలెను అభిమానం
మనసంస్కృతి మనధర్మము ఉన్నతిపై

అన్యాయము అక్రమాల నణచుటయే
ఏమూలను ధర్మమిలను నిలుపుటయే
ఏకాత్మగ పొరులెచటఁ బలుకుటయే
ఏకమ్మయి సౌఖ్యమ్ముగ బ్రతుకుటయే

---


Happy Deepavali
*With the Best Compliments from*

*Hanuman Rachoor*
REALTOR®



Please feel free to contact me if you are planning to buy, sell or lease any real estate properties through out New Jersey.
I can provide services in:

- Provide the comparative Market Analysis of the property
- Assist buyers in buying the primary or investment properties
- Assist sellers in selling their property
- Assist landlords or property owners to rent their Property
- Assist renters to find the right home for renting
- Any other residential and or commercial Real Estate needs.

PUBLICTRUST REALTY GROUP

Tel: (856) 426-3509
email: hanuman.rachoor@gmail.com

## New TFAS Board of Trustees - Oath Taking Ceremony (April 28, 2018)



## TFAS & DTA Sangeetha Vibhavari - June 24, 2018



# మొలకెత్తిన పెసలతో పసందైన తయారీలు

## మంచికంటి హైమ, ఎడిసన్, న్యూజెర్సీ

పెసల మొలకలకు కావలసినవి ముడి పెసలు.

Wholefoods లో పెసలకి మంచి మొలకలు వస్తాయి.

పెసలను 15, 16 గంటలు నీటిలో నానబెట్టి తర్వాత ఒక ప్లాస్టిక్ డబ్బాలో పోసి కొద్దిగా వెలితిగా మూత పెట్టాలి. ఆ డబ్బాని ఒక వెచ్చటి ప్రదేశములో పెట్టాలి – ఓవెన్ అనుకూలమైన ప్రదేశం. Temparature ని బట్టి రెండు మూడు రోజులలో పొడవైన మొలకలు వస్తాయి. ఇలా పెసలే కాదు రక రకాలైన మొలకలు చేసుకోవచ్చు.

మొలకల తో breakfast

కావలసినవి: మొలకలు, నిమ్మ రసము, నానబెట్టిన బాదం, నానబెట్టిన వాల్నట్, పచ్చి కొబ్బరి, పచ్చి మిరప కాయలపేస్ట్ .

బాదం, వాల్నట్, కొబ్బరి చిన్న చిన్నముక్కలుగా కోసి మొలకల లో కలపండి. తర్వాత పచ్చి మిరప కాయల పేస్ట్ కలపండి. రుచి కోసం నిమ్మకాయ రసం కలపండి. కావాలంటే కొద్దిగా ఉప్పు కలపండి.

రక రకాలైన పళ్ళు, అంటే, బెర్రీస్, అరటి, ఆపిల్, కివి, దానిమ్మ లాంటి పళ్ళు కూడా కలపచ్చు.

మొలకల తో వెజిటబుల్ సలాడ్

కావలసినవి: బెల్ పెప్పర్, కుకుంబర్, టమాటో, తురిమిన కారట్, chop చేసిన కొత్తిమీర, పచ్చి మిరపకాయల పేస్ట్, అప్పుడే తురిమిన కొబ్బరి, నిమ్మకాయ రసం, ఉప్పు.

చేసే విధానం: బెల్ పెప్పర్స్, కుకుంబర్, టమాటో అన్నింటినీ చిన్న ముక్కలుగా చెయ్యాలి. వాటిని మొలకల లో కలిపిన తర్వాత, తురిమిన క్యారట్, కొత్తిమీర, కొబ్బరి, పచ్చిమిరపకాయ పేస్ట్, నిమ్మకాయ రసము, ఉప్పు కలపాలి.

అంతే పద్ధతి! తక్కువ సమయంలో అతి రుచికరమైన ఆరోగ్యకరమైన సలాడ్ రెడీ.





**FOR ALL YOUR REAL ESTATE NEEDS RESIDENTIAL/COMMERCIAL**

**WE ARE HERE TO HELP YOU**

**REALTY MARK PLATINUM**

**1430 OAK TREE ROAD, ISELIN, NJ 08830**

**732-515-2997/732-208-4389**

**WE OFFER VARIOUS PLANS WHEN YOU BUY OR SELL YOUR HOME**

**PLEASE CONTACT US 732-515-2997/732-208-4389**

# TFAS Summer Picnic (August 19, 2018)












## దీపావళి కవితల పోటీలలో రెండవ బహుమతి గ్రహీత

# జత కలిస్తే

### నామని సుజనాదేవి, హుస్నాబాద్, సిద్దిపేట జిల్లా

బిందువు బిందువు కలిస్తేనే కదా సింధువయ్యేది
ఎన్ని యోజనాల దూరమైనా అడుగుతోనే కదా మొదలయ్యేది
అక్షరానికి  ఏ అర్ధం తెలీదు
అక్షరాలు  జత కూడితేనే కదా పదాలయ్యేది
పదాలకే కదా అర్ధం పరమార్ధం ఉండేది
ఎవరో ఒకరు ఎప్పుడో ఒకప్పుడు ముందు నడిస్తేనే  కదా
తరువాతి  వారికి బాటయ్యేది
బిందువులన్నీ కలిస్తే నే కదా
వాగులు, వంకలు, చెరువులై  జీవనాధారమయ్యేది
ఒక చేతికి మరో చేయి జత కలిస్తేనే కదా చప్పట్లయ్యేది
అడుగు అడుగు కలిస్తేనే కదా దూరాలు కలిపే గమ్యం చేరువయ్యేది
మతాలన్నీ ఒక గొడుగు కిందకు చేరితేనే కదా
విశ్వా మానవ సౌభ్రాతృత్వం వెల్లివిరిసేది
కులాలన్నీ సంఘటితమై తేనే కదా
సర్వ మానవ సమానత్వం ఆవిష్కృతమయ్యేది
ఒకరి మీద ఒకరు, ఒకరిపై ఒకరు ఆధార పడితేనే కదా సమాజమయ్యేది
భక్తీ బావం తోడైతేనే కదా భజన చక్కగా సాగేది
శృతి లయలు తోడైతేనే కదా పాట పల్లవించేది
లబ్ డబ్ రెండూ కూడితేనే కదా శ్వాస సంపూర్ణం  అయ్యేది
ఉచ్ఛ్వాసానికి నిశ్వాసం తోడైతేనే కదా ప్రాణం నిలిచేది
మాట మాట కలిస్తేనే కదా సత్సంబంధాల వారధయ్యేది
అంతా  ఆనందంగా ఉంటేనే కదా
మది ఉత్సాహంతో ఉప్పొంగి ఉరకలేసేది
మనిషి మనిషి కలిస్తేనే కదా బంధం నిలిచేది
మనసు మనసు కలిస్తేనే కదా మానవత్వం పరిఢవిల్లేది

## TFAS Isha Yoga Community Event (Sept 29, 2018)






# నడక !

**కుంతి** Secunderabad

కాలము పని యేమి? కాళ్లున్న చాలును!
పద! నడువుము! వీడి బద్ధకమును!
అడుగు పడని వేళ ఆయువు తరుగును!
క్రమముగా ఊబకాయము కలుగును!

పెరిగిన కాయము పెద్దరోగములకు
పలు సమస్యలకు నిలయమగును!
కాలు కదపకుండా మూలకు కూర్చొను
బద్ధకస్తుల కీళ్ళు పలుచబడును!

చెరువు గట్టు నడక చేకూర్చు సుఖమును!
పార్కు నడక ప్రాణవాయువిడును!
వేకువ వ్యాహ్యాళి విటమిన్ డి పెంచును!
సాయంత్రపు నడక శాంతి నిడును!

టీవీ గది వదిలి తీవీగ నడిచిన
మడతలు పొట్టపై మాయమగును!
మంచమును వదిలి కొంచెము నడిచిన
బారెడు కొవ్వయు దూరమగును!

నడచినంత సేపు నడుచును మన మేను!
కాన నడవవలెను కటువయినను!
నడక విడిన నాడు పడక తోడుగ చేరు!
చిన్న వయసున చితి  చెంత చేరు!


VEDIKA CREATIONS
www.vedikacreations.com
Making Moments Memorable...

DURGA BALUSU
Tel: (732) 725-1229
info@vedikacreations.com

www.razberrys.net
www.vedikacreations.com
www.vedikamatrimony.com

www.facebook.com/vedikacreations

# TFAS Diwali 2018 - Sports & Cultural Competitions










# చాకి రేవు

జిట్ర సంధ్య, క్రాన్ బరీ, న్యూజెర్సీ

"ఇదిగో బుజ్జీ .. రేత్రి సివరాఖరి బస్సుకి నాన్నా నేను ఊరెళ్తున్నాం, నీకెటూ రేపు కాలేజీ ఉంది కదా, అమ్మమ్మా, నువ్వూ ఇక్కడే ఉండండి, అర్థమైందా?"

"సరేనమ్మా"

ఏంటో ఈ ముసల్ది, ఊరొదిలొచ్చేత్తున్నప్పుడేమో రానని గోల సేసింది, ఇప్పుడేమో ఏద్దైనా పనిమీద ఊరెల్దామంటే రాదు. అక్కడేమో అందరూ ఈవిడగారిని అడుగుతారు, పెతోడికీ సమాధానం సెప్పడానికి ప్రాణాలు పోతున్నాయి అంటూ రత్నావళి గొణుక్కుంటుంది.

"ఏటే మాయక్కనే ముసల్ది అంటన్నావ్"

"నీ అక్కే కాదయ్యా, నాకమ్మ గూడానూ" అని సమాధానం చెప్పింది.

"రెండో ఫ్లోర్లో వుండే సుమతమ్మగారు ఎదో కూరిత్తారంట ఎల్లవే"

"అలగలగే"

చేస్తున్న పని ఆపి సుమతి దగ్గరికి వెళ్ళింది రత్నావళి, ప్లాస్టిక్ సంచిలో మిగిలిన కూర పెట్టిచ్చిందావిడ. ఇంటికొచ్చి తెరిచి చుస్తే కూర పాచిపోయింది. రత్నావళికి కలుక్కుమంది, ఎలా బ్రతికాం ఇప్పుడు ఎలా అయిపోయాం అనిపించింది. తల్లి పక్కనే ఉండటంతో మనసులో భావాలు పైకి కనపడకుండా ఉండటానికి ప్రయత్నిస్తుంది. సక్కుబాయికి మూర్తిగారి భార్య పెట్టె నైవేద్యం గుర్తొచ్చింది.... పేద్ద విస్తరాకులో అన్నం రాశిపోసి, ముద్దపప్పు, తెలగపిండి కూర, పొంగుబూర్లు, సగ్గుబియ్యమేసి వండే క్షీరాన్నం. ఇయన్నీ బుట్టలో పెట్టి, కుంచెడు బియ్యం కూడా పెట్టేదావిడ.

సక్కుబాయికి అరవయ్యేళ్ళుంటాయి, ఐదున్నరడుగుల మనిషి, ఎత్తుకు తగ్గ శరీరం, ఆ వయసులో కూడా ఇంట్లో పనంతా తనే చేస్తుంది. పదేళ్ల క్రితంవరకూ సక్కుబాయి ఒక వెలుగు వెలిగింది.

సక్కుబాయిది మొగల్తుఱ్ఱు దగ్గర ముత్యాలపల్లి, తరతరాలుగా వస్తున్న చాకలి వృత్తి కొనసాగించేది. ఎవరింట్లో ఆడపిల్ల పెద్దమనిషైనా, పురుడైనా సక్కుబాయి ఉండాల్సిందే. ఆ కార్యక్రమాలకి సక్కుబాయి తెచ్చే తెల్ల చీర కట్టడం ఆ ఊరి ఆనవాయితీ. సక్కుబాయి ఉతుకంటే ఊరందరికీ ఇష్టమే, సక్కుబాయి చేతిలో ఏనాడు ఒకరి చీర పోవడం లేదా చినిగిపోవడం జరగలేదు, చిన్న పిల్లలకి స్నానం చేయించినంత జాగ్రత్తగా ఉతికేది బట్టలు. ఊర్లో ఎవరు అమ్మవారికి నైవేద్యం పెట్టుకున్నా ఆమెకే చేరేది.

పెళ్ళిళ్ళ లాంటి శుభకార్యాలకు సక్కుబాయి భర్త ఎంకన్నతోనే పిలుపులు చెప్పించేవాళ్ళు, ఎంకన్న చేసే ఇస్త్రీ అసలు ఆ ఊర్లో పోటీయే లేదు. నేత చొక్కాలు ఉతికి ఇస్త్రీ చేసాడంటే కొంగరెక్కల్లా ఉండేవి. కొడుకు లేకపోవడంతో తన తర్వాతి తరం ఇదే వృత్తిని కొనసాగించేలా తమ్ముడు వీరబాబుని కూతురుకిచ్చి పెళ్లి చేసింది. కూతురు రత్నావళికి ఒక కొడుకు, కూతురు పుట్టారు. ఊర్లో రానురాను బయట ఉతికించుకునే వాళ్ళు తగ్గిపోయారు, అందరూ వాషింగ్ మెషిన్లకి మెల్లగా అలవాటు పడుతున్నారు, సక్కుబాయికి యాభయ్యేళ్లొచ్చేసరికి ఇస్త్రీకి పని తప్పించి వేరే ఏది ఉండేది కాదు, కానీ పెళ్ళిళ్ళకి ఇతర శుభకార్యాలకి మాత్రం సక్కుబాయి దంపతులు ఉండాల్సిందే.

పిల్లలు పెద్దవడంతో ఖర్చులు పెరిగాయి.మనవడు శరత్, కాలేజీ జాయిన్ అవడానికి భీమవరం వెళ్తుంటే, మనమందరం కూడా వెళ్లాల్సిందే అని పట్టుపట్టింది రత్నావళి. ఎన్నాళ్లిలా రూపాయి రూపాయి సంపాదించాలి? భీమవరంలో చాలా అపార్టుమెంట్లు ఉంటాయంట, అక్కడ వాచ్ మెన్ గా చేరితే ఇస్త్రీ కూడా చేసుకోవచ్చంట, ఆళ్ళే ఇల్లిత్తారంట అని స్నేహితురాలు చెప్పడంతో ఇంకా మొండిపట్టు పట్టింది. ఊరొదిలి వెళ్లడం ఇష్టంలేకపోయినా ఖర్చులకి తలొగ్గి వీరబాబు ఒప్పుకున్నాడు. ఎంకన్నకి, సక్కుబాయికి ఊరొదిలి వెళ్లాలంటే మనసొప్పలేదు, కూతురి గోల పడలేక వాళ్ళూ ఒప్పుకున్నారు. ఎదో అపార్టుమెంట్లో వాచ్ మాన్ గా వీరబాబు కుదురుకున్నాడు, గ్రౌండ్ ఫ్లోర్ లో రెండు గదులిచ్చారు ఉండటానికి, వంటగదిలో వీరబాబు దంపతులు పడుకుంటే, పిల్లలు, ఎంకన్న దంపతులు గదిలో పడుకునేవారు. అక్కడ పరిస్థితులకి ఇమడలేక ఎంకన్న ఆరునెల్లకే మంచంపట్టి చచ్చిపోయాడు. ఏదో చప్పుడవ్వడంతో గతంనుంచి బయటికొచ్చింది సక్కుబాయి.

"అక్కా, రేపు మన సుబ్బడి కూతురి పెళ్లి, రేత్రి ఆఖరి బస్సుకి ఊరెళ్తున్నాం, నువ్వు కూడా వత్తే బోంటాది" తల అడ్డంగా ఊపింది సక్కుబాయి.

అలవాటైన సమాధానమే కావడంతో వీరబాబు పెద్దగా పట్టించుకోలేదు.

"సెప్పడం మరిసేపోయాను, రేపు అదే మూర్తానికి శరత్ ఫ్రెండు పెళ్ళంటా, ఆడు ఇక్కడికొత్తన్నాడు" ఈసారి సక్కుబాయి మోహంలో వెలుగు కనపడింది.

మనవరాలు కాలేజీకి వెళ్ళిపోయాక, వంట పనిలో పడింది సక్కుబాయి. ఎలా వచ్చాడో కానీ చడీచప్పుడు లేకుండా వెనకనుంచొచ్చి అమ్మమ్మా అని పట్టుకున్నాడు శరత్. మనవడిని చూసి ఆర్నెల్లయింది, ఆమె ఎంతో సంతోషంగా వుంది.

Contd --- next page





**Lakshmi Nandiwada, M.D.**, is board certified in pediatrics and has been practicing in Manalapan for the last 30 years. Dr. Nandiwada believes in a holistic approach to wellness for children and teens, looking at the physical, mental, emotional and social issues that may affect your child's development. She has been voted the top pediatrician in the area by the Consumer Research Council of America and was awarded 5 Stars by Talk of the Town.

**Areas of Interest:**

- Routine Physical Exams
- Sports Physicals
- Preventive Care
- Adolescent Care
- Vaccinations and Flu Shots
- Teen Consults
- Behavioral Issues: ADD, ADHD, Obesity, Anxiety, Depression, Autism

**To schedule an appointment, please call 732-431-0505.**

**Meridian Medical Group – Pediatrics**
195 Route 9 South
Manalapan, New Jersey 07726

**Office Hours:**
Monday - Friday
8:30 a.m. - 5 p.m.
One Saturday per month:
9 a.m. -12 p.m.



**Lakshmi Nandiwada, M.D.**
Board certified in pediatrics

**Medical Training**
**Residency**
Charity Hospital at New Orleans, Louisiana
**Medical Degree**
Guntur Medical College, Andhra University, India

**Certifications**
Hypnotherapy
Reiki Therapy
Health and Nutrition Coach by IIN

Zocdoc
Available on Zocdoc
BookMyDoctorAppointment.com

K.Hovnanian Children's Hospital
AT JERSEY SHORE UNIVERSITY MEDICAL CENTER

Now part of the Hackensack Meridian Health family

కాసేపు ఇద్దరూ కబుర్లు చెప్పుకున్నారు, శరత్ బట్టలు ఉతికి, అన్నం వార్చిన గంజి బట్టలకి పెట్టి ఆరేసొచ్చి మనవడు, తను భోజనం చేసారు. సక్కుబాయి నడుంవాల్చింది, శరత్ పక్కనే వచ్చి కూర్చున్నాడు.

"అమ్మమ్మా... ఒకటి అడగనా?"

"అడగరా"

"నీకు మనూరంటే చాలా ఇష్టం కదా, ఎప్పుడైనా వెళ్లాల్సొస్తే ఎందుకు వెళ్లనంటున్నావ్?"

"అయన్నీ నీకు అర్థంకావురా, ముసల్దాన్ని, చాదత్తం అని మీ అమ్మే అంటాది కదా"

"చెప్పమ్మమ్మా, నాకోసం చెప్పవా?"

"అది సిన్నాసితకా ఇషయం కాదురా, నా మనసు ఇరిగిపోయింది, ఎప్పుడూ ఉతికిన గుడ్డలతో కలకల్లాడిపోయే నా సాకిరేవు ఇయ్యాల ముట్టుగుడ్డ మయం అయిపోయిందిరా, ఇలాటియ్యి నీతో మాట్టాడొచ్చో లేదో నాకు తెలియదు కానీ, ఇది ఆడోళ్ళ సమిస్య కాదురా మనందటి సమిస్య. కాలం మోసుకొచ్చిన మార్పుల్లో ఈ ప్యాడ్లు ఒక్కటి, ఎక్కడ చెత్త చుసిన సగం ఇవే ఉంటాయి. నల్ల సంచుల్లో కట్టి మటీ పడేత్తన్నారు. ఆటిని కుక్కలు పీకి చెండాలం సేత్తన్నాయి. నాకు అన్నవెట్టిన ఆ సాకిరేవు ఇప్పుడిలా ప్యాడ్లతో, ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయిందిరా. మనసు తరుక్కుపోతుంది, అక్కడికెళ్లి నారేవుని అలా సూడలేక ఊరు ఎల్లనంటున్నాను రా"

అమ్మమ్మ మాటలకి శరత్ కి కళ్లెమ్మట నీళ్ళొచ్చాయ్. ఏం సమాధానం చెప్పాలో అర్థంకాలేదు, తను గవర్నమెంట్ టీచర్ గా చేరి సంవత్సరం కావొస్తుంది. ఉద్యోగం ముత్యాలపల్లికి ముప్పై కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుతం వేరే ఫ్రెండ్తో కలిసి ఉంటున్నాడు. ఇక్కడికొచ్చే ముందే ఊర్లో వున్న శిథిలావస్థలో వున్న పెంకుటింటిని కొంచెం బాగుచేయించాడు, మంచిరోజు చూసి అమ్మమ్మని అక్కడికి తీసుకెళ్లి తనతో పాటు ఉంచుకోవాలని అనుకున్నాడు, రోజూ ముప్పై కిలోమీటర్ల ప్రయాణం చెయ్యడానికి సిద్ధమయ్యాడు. అమ్మమ్మని ఊరు తీసుకెళ్లాలంటే తను చెయ్యాల్సిన పని మరొకటుంది అర్థమైంది. ఆరోజు రాత్రి పెళ్ళిలో తన స్నేహితులతో మాట్లాడొచ్చాడు. వాళ్ళ దగ్గర కావాల్సిన సమాచారం సేకరించాడు, రెండునెలల్లో తిరిగి అమ్మమ్మ దగ్గరికొచ్చాడు.

"అమ్మమ్మా నువ్వు నాతో రావాలి"

"ఎక్కడికిరా"

"నేను ఉద్యోగం చేసే చోట భోజనానికి ఇబ్బందిగా వుంది, నువ్వుంటే బావుంటదనిపించింది, రా అమ్మమ్మా"

మనవడు అంతలా అడుగుతుంటే కాదనలేక పోయింది. కూతురు, అల్లుడు కూడా ఆనందపడ్డారు. మంచిరోజు చూసి ఇద్దరూ బయల్దేరారు.

బస్సు ముత్యాలపల్లి వైపు వెళ్లడంతో సక్కుబాయి గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

"ఇదేటి మనూరేపు ఎల్తుంది బస్సు, నాకు అబద్దం చెప్పి మనూరు తీసుకెల్తాన్నావ్ కదా, నువ్వు కూడా నన్ను మోసం సేత్తన్నావా?"

"నన్ను నమ్మమ్మమ్మా, ఒక్క అరగంట ఓపికపట్టు"


సుమారు తొమ్మిదేళ్లయ్యింది ఊరుచూసి, ఎన్నో మార్పులొచ్చాయి. అరుగుమీద కూర్చుని బియ్యమేరుకుంటూ కబుర్లు చెప్పుకునే ఆడోళ్లు, చుట్ట కాలుస్తూ వెళ్ళేవాళ్ళని వచ్చేవాళ్ళని పలకరించే ముసలోళ్ళు, వీధిలో ఆడుకునే పిల్లలెవరూ కనిపించలేదక్కడ. పెద్ద పెద్ద ఇళ్లు అంతే పెద్ద ప్రహరీ గోడలు,

మనవడు రేవు వైపు తీసుకెళ్తుంటే, గుండెలు బిగపట్టి నడుస్తుంది సక్కుబాయి. ఏం చూడాల్సొస్తుందో అక్కడ అని ఆందోళన చెందింది. కానీ ఆశ్చర్యం, చాకిరేవు మునుపటిలా శుభ్రంగా వుంది. నీళ్లు కూడా తేటగా వున్నాయి. ఆనందంగా మనవడివైపు చూసిందామె.

"ఆరోజు నువ్వు నాతో మాట్లాడిన మాటలు నన్ను ప్రభావితం చేసాయి. ఒక స్వచ్ఛంద సంస్థ లో చేరాను, ప్రతినెలా జీతంలో కొంతమొత్తం వాళ్ళకి ఇస్తానని మాటిచ్చాను. మన రేవుని పునరుద్ధరించాలని వాళ్ల సహాయం కోరాను, గత రెండు నెలలుగా నేను ఆ సంస్థ వాళ్ళు కలిసి ఇదంతా శుభ్రం చేసాం. మగవాళ్ళతో ప్యాడ్ల గురించి మాట్లాడాలంటేనే ఇప్పటికీ ఆలోచించేవాళ్లున్నారు. కానీ నువ్వు మాత్రం సమస్యని పర్యావరణ కోణం లో చెప్పావు, అదే సంస్థ వాళ్ళ ఆధ్వర్యంలో గుడ్డతో చేసిన ప్యాడ్లు తక్కువ ధరకే ఊర్లో సరఫరా చేయించాము.

ఒకవేళ ఎవరైనా యూజ్ అండ్ త్రో ప్యాడ్లు వాడాల్సొస్తే వాటిని రోడ్ల మీద పడెయ్యకుండా మండించి బూడిద చేసే ఇన్సినేరేటర్ ఒకటి ఏర్పాటు చేసాము అమ్మమ్మా."

మనవడు చెప్పే ఒక్కోమాటకీ మురిసిపోయింది సక్కుబాయి. అక్కడ నుంచి నేరుగా ఆవిడని సొంతింటికి తీసుకెళ్లాడు. అప్పటికే మధ్యాహ్నం అవ్వడంతో కూరగాయలు తీసుకురావడానికి శరత్ బయటికెళ్తుంటే సుబ్బారావు గారి ఇంటినుండి పిలుపొచ్చింది, అమ్మవారి నైవేద్యం తీసుకెళ్లమని. ఎండని లెక్కచెయ్యకుండా నెత్తి మీద చెంగేసుకొని వడివడిగా పోతున్న అమ్మమ్మని తృప్తిగా చూస్తుండిపోయాడు శరత్..



**With Best Compliments from**



# Jaya & Sudhakar Rayapudi

# నాన్న ఎవరు?

కలవల గిరిజా రాణి, నవి ముంబాయి

స్కూల్ వదిలిపెట్టారు. ఇంటికి రావడంతోనే అమ్మా అమ్మా అంటూ వచ్చాడు శివ. ఏదో పనిలో వున్న రత్న తలెత్తి "ఏంటిరా, అంత కంగారు, ఏంటి సంగతి?" అంది. "రేపు ఏదో నాన్నల రోజటమ్మా! నాన్న గురించి ఏదైనా వ్రాసుకుని రమ్మన్నారు. నువ్వు ఎప్పుడూ నాన్న గురించి ఏదీ చెప్పలేదు. ఎలా వుంటారో కూడా తెలీదు. ఇప్పుడు చెప్పమ్మా. వ్రాసి మా టీచర్ కి చూపిస్తాను" అన్నాడు శివ. ఆ మాట వినగానే రత్న కోపం పట్టలేకపోయింది. ఆవేశంతో ఊగిపోతూ "శివా అవతలకి పో నా దగ్గర నాన్న అనే మాట ఎత్తావంటే నరికి పోగులు పెడతాను" అంటూ వాడి వీపు మీద దబదబా బాదేసి, అరిచేసరికి బిక్క మొహం వేసుకుని శివ బయటకి వెళ్లి పోయాడు. పదేళ్ల పసి కూన వాడికేం తెలుసు, తల్లి ఆక్రోశానికీ ఆవేదనకీ అర్థం? వాడు వెళ్ళినవైపే చూస్తూ సుళ్ళు తిరుగుతున్న కన్నీళ్ళు తుడుచుకుంది రత్న. అసలు కొడుకుని చూస్తేనే చిర్రెత్తిపోతుంది తనకి. పైగా ఏదైతే మర్చిపోవాలను కుంటున్నదో అదే గుర్తు చేసాడు. అయినా గుర్తు రావడానికి మర్చిపోతేకదా! మర్చిపోయే సంగతి కాదు కదా! జీవితాంతం తనని వెంటాడి వేధించే చేదు గుర్తులవి. ఆ చేదు తప్ప తీపి లేని జీవితం తనది. తనవంటి అభాగ్యురాలు ప్రపంచంలో ఇంకెక్కడా వుండదు. మళ్ళీ ఒక్కసారిగా గతమంతా సినిమా రీలు లాగా కళ్ళముందు తిరిగింది.

అందరిలాగానే తనకీ ఓ తల్లీ ఓ తండ్రీ ఓ బాల్యమూ అన్నీ వున్నాయి. కానీ రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం. అయితే ఆ రెక్క కేవలం తన తల్లిదే అవడం ఆ ఇంటి విశేషం. మందు చుక్క కోసం తన తల్లి మంగ రెక్కలమీద ఆధారపడి వుండేవాడు తన తండ్రి నారాయణ. ఏ పనీ చెయ్యడు రాత్రయేసరికి పీకలదాగా తాగడం తాగింది దిగేదాకా పెళ్ళాన్ని చితకబాదడం. ఆ తర్వాత మళ్లీ సాయంత్రం దాకా పడి నిద్ర పోవడం. అదే నారాయణ పని. ఆ హింస భరించి. తెల్లారాక దెబ్బలకి మందుపూసుకుని పనికి వెళ్లి పోయేది మంగ. నాలుగిళ్ళలో పాచి పనులు చేసేది. పుట్టిన ఇద్దరు పిల్లల్లో చిన్నది రాణికి నాలుగేళ్ల వయసులో ఫిట్స్, జ్వరంతో సరైన సమయంలో మందులు ఇప్పించలేకపోయేసరికి నూరేళ్ళూ నిండిపోయాయి. పెద్దది రత్నకి పన్నెండేళ్ళు.

ఏది ఆగినా వయసు ఆగదుగా! పదమూడు తగలబోతూండగా ఈడేరింది. ఇక బడి మానేసి ఇంట్లో తల్లికి సాయం చేస్తూ వుండేది. సాయంత్రం తండ్రి వచ్చే సమయానికి తినేసి నిండా ముసుగేసుకుని పడుకుండిపోయేది. తండ్రి అంటే చాలా భయం. తండ్రి తో అకారణంగా రోజుకోసారైనా దెబ్బ లు తినేది పాపం. తల్లి పడే బాధలు దుప్పటి ముసుగులోనుండి వింటూ గడగడ వణికిపోయేది. ఇంట్లో ఎదుగుతున్న కూతురు వుందన్న విషయమే పట్టేది కాదు నారాయణకి. పశువులాగే ప్రవర్తించేవాడు.

ఓ రోజు నాలుగిళ్ళవతల గుడిసెలో వుండే పోచమ్మకి నెలలు నిండి నొప్పులొస్తున్నాయని, మంత్రసాని పని తెలిసిన మంగని తీసుకెళ్ళింది పోచమ్మ తల్లి. మొగుడికి కూర, పులుసు చేసి అన్నీ పెట్టేసి, " మీ అయ్యొస్తే, అన్నం పెట్టు నేను పోచమ్మకి పురుడుపోసి, బొడ్డు కత్తిరించి వస్తా ఏ టయమవుతుందో తెలీదు." అంటూ జాగ్రత్తలు చెప్పి వెళ్ళింది. రత్నకి గుండెల్లో రాయి పడింది. తండ్రి వచ్చి ఏం గోల చేస్తాడో అని బిక్కచచ్చిపోయింది. రానే వచ్చాడు నారాయణ తూలుకుంటూ. "ఎక్కడ చచ్చావే దొంగ మొహం దానా అన్నం పెట్టు" అంటూ బయటనుండే అరుస్తూ వచ్చాడు.

"అయ్యా అమ్మ లేదు పోచమ్మత్తకి నొప్పులొస్తున్నాయంటే ఎల్లింది. అన్నం, పులుసు సేసింది. నే పెడుతున్నా వణ్ణం కూకో" భయం భయంగా అంటూ కంచం పెట్టి వడ్డించింది. పెళ్ళాన్ని, కూతురిని తిడుతూనే, అన్నం తిన్నాడు.

వెనక కూతురు తినడానికి మిగిలిందా లేదా అని కూడా చూడకుండా వండింది మొత్తం తిని మంచమెక్కాడు. తండ్రి తిన్నాక అడుగున మిగిలిన నాలుగు మెతుకులు వూడ్చుకుని కాస్త తిన్నాననిపించి, ఓ మూల చాప పరుచుకుని ముడుచుకొని పడుకుంది రత్న.

తాగిన మత్తులో వుండి దొర్లుతున్న నారాయణకి, నిద్ర పోతున్న రత్నలో కూతురు కనపడలేదు వాడి కోరిక తీర్చుకోవడానికి ఓ ఆడది కనపడింది. చిన్నపిల్ల, కన్నకూతురు అని కూడా ఆలోచించే స్థితిలో లేడు. తన పైశాచికత్వంతో, కూతురు మీద కన్నేసాడు. ఏం జరుగుతున్నదీ అర్థం కాని రత్న భయపడిపోయి పెనుగులాడినా, ప్రయోజనం లేకపోయింది. అయ్యా! వదులు వదలు అంటున్నా కూడా వావివరుస కూడా చూడని పశుబలం ముందు పసిది బలయిపోయింది.

పోచమ్మకి పురుడు పోసి, బిడ్డను దాని చేతిలో పెట్టి, వాళ్ళు ఇచ్చిన ఈనాము తీసుకుని ఇంటికి చేరింది రత్న. ఎదురుగా కనపడ్డ దృశ్యం చూడగానే నిశ్చేష్టురాలయి పోయింది. పూనకం వచ్చినదానిలా వూగిపోయింది. ఇన్నాళ్లూ తాగివచ్చినా తన్నినా ఎన్ని హింసలు పెట్టినా నోరు మూసుకుని సహించింది. కానీ ఈ పశువు ఈరోజు కన్నకూతురి జీవితాన్నే

బుగ్గి చేసేసరికి కట్ట తెగిన గోదారిలా ఉగ్రరూపం దాల్చింది. అపరకాళికే అయిపోయింది. ఏమీ జరగనట్టే మంచం మీద పడి దొర్లుతున్న మొగుడ్ని ఎగిరి కాలితో తన్ని 'థూ నీ బతుకు చెడ కూతురన్న ఇంగితజ్ఞానం కూడా లేదా! నీకన్నా పశువులు నయం", అంటూ మొగుడి మొహం మీద గాండ్రించి ఉమ్మింది. దాంతో నారాయణ లో రోషం పొడుచుకొచ్చి, మంగ జుట్టు అందిపుచ్చుకుని, వంగోబెట్టి ధభీధభీ వీపు మీద కొట్టసాగాడు. ఇన్నాళ్లూ ఎంతగా కొట్టినా ఎదురుతిరగలేదు మంగ. ఈరోజు మాత్రం వెర్రికోపం వచ్చేసింది. బిక్క చచ్చిపోయి, జరిగినది అర్థం కాక ఓ మూల కూర్చుని వణికిపోతున్న రత్నని చూసేసరికి, మొగుడి మీద కోపం, ఆక్రోశం, అన్నీ కలగలిపి, ఒక్కసారిగా మొండి ధైర్యం తెచ్చుకుని, తెలియని బలంతో మొగుడి పట్టుని విడిపించుకుని, మూల నున్న కత్తిపీట అందుకుంది. భీకర అవతారంతో, జుట్టు ముడి విడిపోయి, కళ్ళలోనుండి నిప్పులు కురిపిస్తూ కత్తిపీటతో ముందుకు వస్తున్న పెళ్ళాన్ని చూసి నారాయణ. " ఏందే బెదిరిస్తున్నావా? నా ఇష్టం వచ్చినట్లు వుంటాను. ఎదురుతిరిగితే అమ్మాకూతుళ్ళని నరికిపోగులు పెడతాను. ఆగక్కడ" అంటూ ఇంకా ఏదో అంటూనే వున్నాడు. అవేమీ వినిపించుకోకుండా మంగ ఎక్కడనుండి తెచ్చుకుందో పిచ్చి బలం ఒకటే వేటు నారాయణ మెడమీద వేసింది, ఎర్రటి వేడి నెత్తురు వెచ్చగా మంగ మొహం మీద చిమ్మించి కొట్టింది. చూడడానికి అపర భద్రకాళిలా వుంది. బెదిరిపోతూ చూస్తున్న రత్న భయంతో వణికిపోయింది. కత్తిపీటని పక్కన పడేసి బెదిరిపోతున్న కూతురిని దగ్గరకి తీసుకుని భోరుమంది మంగ." ఈ పని ఎప్పుడో చేసుంటే బాగుండేది ఇప్పటికైనా మన పీడ విరగడయింది." అంది.

భర్తని హత్య చేసిన కారణంగా మంగకి కోర్టులో యావజ్జీవ కారాగార శిక్ష పడింది. ఎందుకు ఆ హత్య చేయాల్సివచ్చిందో తెలుసుకోవలసిన అవసరం ఆ న్యాయదేవతకి లేకపోయింది. ఫలితంగా రత్నకి తల్లి కూడా దూరమైంది. నిరాధారంగా నిలబడిన ఆ పసిదాన్ని పిన్ని వరాలు తన ఇంటికి తీసుకువెళ్ళింది. మొగుడు ఇష్టం లేకపోయినా, వరాలు నోటికి భయపడి ఏమీ అనలేక పోయాడు. తన పిల్లలతో పాటు ఓ ముద్ద పెడితే సరి అనుకుంది వరాలు. కానీ చూస్తూండగా రత్న లో కలిగే శారీరక మార్పులు గమనించి, అనుమానం కలిగింది. డాక్టర్ దగ్గరికి తీసుకువెడితే, వరాలు అనుమానం నిజమే అయింది. రత్నకి నాలుగో నెల. కడుపు తీసెయ్యడానికి ప్రయత్నం చేస్తే పెద్ద ప్రాణానికే ముప్పు అంది ఆ డాక్టర్.

ఏం చెయ్యాలో పాలు పోలేదు వరాలుకి. మంగని కలవడానికి వెళ్ళి, అక్కతో రత్న సంగతి చెప్పగానే, షాక్ తో వెనక్కి విరుచుకుపడిపోయిన మంగ మరి లేవలేదు. యావజ్జీవ శిక్ష పూర్తవకుండానే జీవితం ముగిసిపోయింది మంగకి. రత్నకి జీవితమంతా చీకటైపోయింది. పిన్నిని పట్టుకుని బావురమంది. "నాకు బతకాలని లేదు పిన్నీ చచ్చిపోతాను" అంటూ ఏడవసాగింది.

రత్నకి తోడుగా నిలబడింది కానీ వరాలు, మొగుడి చేతా, బంధువులచేతా సూటీపోటీ మాటలనిపించుకుంది. రత్నని ఇంటి నుంచి గెంటెయ్యమని వరాలు మొగుడు ఒకటే గోల. కాళ్ళావేళ్ళా పడి పురుడు అవగానే తల్లీ బిడ్డలని పంపేస్తానని అప్పటిదాకా ఊరుకోమని బతిమిలాడితే ఎలాగోలా ఒప్పుకున్నాడు వరాలు మొగుడు.

ఏం జరుగుతోందో కూడా తెలీని పసిది కడుపేసుకుని తిరుగుతోంటే అందరికీ ఎగతాళే. ఇంటినుండి బయటకి పంపేది కాదు వరాలు. చూస్తూండగానే తొమ్మిది నెలలు నిండి, నొప్పులు మొదలయ్యాయి రత్నకి. వరాలు గబగబా ఆటో మాట్లాడి రత్నని పెద్దాసుపత్రికి తీసుకెళ్ళింది. ఓ పూటంతా నొప్పులు పడ్డాక ఎలాగైతేనే గండం గడిచి పిండం బయట పడింది. ఇంటికి రాగానే మళ్లీ వరాలు మొగుడు సతాయింపు మొదలయింది. మొదట్లో పెళ్ళానికి కాస్త జడిసి వూరుకున్నాడు కానీ, ఇప్పుడు రత్నకి తోడుగా పిల్లాడు కూడా అయ్యేసరికి, సంపాదించేది కాస్తా ఇలా వీళ్ళ మొహాన పొయ్యాల్సి వస్తోందని, వీళ్ళని పోషించడం తన వల్ల కాదనీ, ఇక బయటకి పంపమనీ గొడవ మొదలెట్టాడు.

ఇక తప్పేలా లేదని వరాలు ఇంతకుముందు పనిచేసిన ఒక టీచరమ్మని బతిమిలాడుకుంటే ఆ స్కూలు తాలూకు హాస్టల్ లో గదులు తుడవడానికీ, కూరలు తరగడానికీ, వంట చేసే ఆమెకు హెల్పర్ గా వుండడానికీ రత్నని తీసుకుంది. ఆ వంటచేసే రంగమ్మ వుండే గదిలోనే రత్నకి, పిల్లాడికి బస. రెండు పూటలా తిండి పెట్టి వెయ్యి రూపాయలు జీతం కింద ఇస్తామనడంతో వరాలుకి నిశ్చింతగా అనిపించి రత్నని అక్కడ వుంచి వెళ్ళి పోయింది. ఏ దిక్కు లేని రంగమ్మ, రత్నని కూతురిలా చూసుకునేది. రత్నకి కలిగిన కష్టాన్ని కడుపులో పెట్టుకుని, తల్లీ బిడ్డలని అక్కున చేర్చుకుంది. రత్నఅక్కడే పని చేసుకుంటూ రంగమ్మ పోయాక తానే వంట మనిషిగా మారి, ఆ హాస్టలే తన నివాసంగా మార్చుకుని, కొడుకుని అదే స్కూల్లో చేర్పించి రోజులు వెళ్ళబోసుకుంటోంది. తన గతం గురించి బయట పడకుండా జీవితం గడుపుతోంది. మెడలో పసుపుతాడు కనపడక ఎవరైనా అడిగితే మొగుడు లారీ కింద పడి చచ్చిపోయాడని చెప్పేది.

Contd --- next page

ఇప్పుడు ఇలా కొడుకు శివ నాన్న గురించి అడిగేసరికి ఉగ్గపట్టుకున్న దుఃఖం మళ్ళీ బయటకి వచ్చింది. బయట తిరిగి తిరిగి ఎప్పుడొచ్చాడో, తల్లిని అన్నం పెట్టమని కూడా అడగడానికి భయపడి ముడుచుకొని పడుకున్నాడు శివ. వాడిని చూస్తూ తనలో తనే అనుకుంది. నాన్న గురించి చెప్పమన్నావు ఏం చెప్పమంటావురా? నీకూ నాకూ ఒకడే నాన్న అని చెప్పమంటావా? తెలుసుకుని నువ్వు బతుకుతావా? అసలు నిన్నుఈ భూమి మీదకి రాకుండానే అంతం చేద్దామనుకున్నాను. నా ప్రాణం పోతుందని చెప్పినా కూడా, నీకు ప్రాణం పొయ్యకూడదనుకున్నాను. కానీ, పిన్నిఒప్పుకోలేదు. నువ్వు భూమి మీద పడ్డాక, నా చేతులతో నిన్నుచంపలేక, ఎక్కడైనా వదిలేసి చేతులు దులుపుకుందామనుకున్నాను. కానీ, మగాడిగా పుట్టావు, అలా వదిలేస్తే నువ్వూ ఓ మృగంగా మారి నాలాంటి ఏ ఆడపిల్ల ఉసురు తీసుకుంటావో, ఏ ఆడపిల్ల జీవితం బుగ్గి చేస్తావో అని భయం వేసి నిన్ను మృగంలా కాకుండా మనిషిలా అయ్యేట్టు పెంచుదామనుకుని నిర్ణయించుకున్నాను. అంతేకానీ ప్రేమతో కాదు నిన్ను చేరదీసింది.

పాము తాను పెట్టిన గుడ్లని తానే మింగుతుందట. అలాగే తన తండ్రి తన పైశాచికత్వానికి కన్న కూతురినే బలి తీసుకున్నాడు. ఇలాంటి తండ్రులని ఏం చెయ్యాలి?

ఆలికి, కూతురి కి తేడా తెలియని మృగాలు వరుస వావి కూడా చూడకుండా ఆకలి తీర్చుకునే పశువులు. తమ కామ వాంఛలకి చిన్న పిల్లలని సైతం బలి తీసుకునే రాక్షసులు. వీరిలో మార్పు రాదా? మారరా వీరు?

ఆ ఆలోచనలతో, ఆవేదనతో నెమ్మదిగా నిద్ర లోకి జారుకుంది రత్న.


**BALACHANDAR JAYARAMAN CPA LLC**

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite 201**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**

**CPA & CGMA**
**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**



**Prompt & Individual Attention by a CPA**

For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605




## Mithra Shenoy

*Why Should You Choose Mithra?*

- Over 15 years of experience in Mercer & Middlesex County
- Superior level of service & Innovative Marketing Strategies
- Excellent Negotiation Skills

**Proud Recipient of NJAR Circle of Excellence Awards since 2010**



**609-933-9312**

**mshenoy05@gmail.com**

"Mithra can find the perfect home to fit every budget and lifestyle "

Gloria NILSON & co REAL ESTATE

# మా స్పైన్ యాత్ర

## అజ్ఞాని, రాకెవే, న్యూ జెర్సీ

కిందటి నెల స్పెను లో కొంత స్వామి కార్యం పడింది. దానిక్కొంత స్వకార్యం కలుపుకుని బయలుదేరాం నేనూ మా కాంతా. ఓ నెల రోజుల ముందు నుంచే అన్ని హంగులూ కూర్చుకున్నా విమానాశ్రయంలోనే ఎదురైందో హంసపాదు. విమాన ప్రవేశపత్రం (Boarding pass) ఎవరో వనితామణి కాక ఓ యంత్ర రాజం ఇస్తుందట. మా కాంతకాపని గొడవ లేకుండా జఱిగిపోయింది. నాకివ్వడానికది మొఱాయించింది. ఏమిటిది నా మూతీ ముక్కూ బట్టతలా కొలతలు వేసి తొమ్మిదేళ్ళ నాటి ప్రయాణపత్రం (Passport) లో ఉన్న చిత్రంతో తో సరిపడలేదంటోందా. ఈ మధ్య ఈ artificial intelligence (నా ఉద్దేశ్యంలో బుద్ధి మాంద్యం) తో చావొస్తోంది సుమా అనుకునేలోపలే విసవిసా నడుచుకుంటూ వచ్చిందో విహంగ వనిత (airline employee), బంతి (బంతంటే భోజనాల బంతని మామూలు వాడుకైనా, అసలర్థం, పంక్తీ, Line అనే. ఏ పంక్తికైనా వాడచ్చా మాటని) ముందుకు కదలకుండా ఎందుకాగిపోయిందీ అన్న విసుగు చూపించేస్తూ. ఇదీ సంగతని నేను చెప్పేలోపలే నా ప్రయాణపత్రం ఇలా తీసుకుని ఆ యంత్రానికలా చూపించేసి OK అన్నది. ఆయంత్రమేమో నా ప్రవేశపత్రేం ముద్ర వేశేసింది, ఫో, పోర పొమ్మికన్ అన్న ఫక్కీలో. అప్పుడర్థమైంది జఱిగిందేమిటో, నేను నా US Passport లో గద్ద బొమ్మలున్న మొదటి పేజీ కాకుండా ముచ్చటగా మూడు సింహాలున్న మూడో పేజీ, అంటే OCI Visa చూపించానా యంత్రానికి, మనోజ్ కుమార్ వేస్తూండే Mr. Bharat లాగా. అదేమో మొఱాయించింది మఱి. మాకాంతేమో బుద్ధిమాంద్యం ఎవఱిదటా అన్నది, అవకాశం ఒదులుకోకుండా.

సరే వెళ్ళి ముందు స్వామి కార్యం చూసుకుని మొదలెట్టాం Barcelona, Sevilla (సెవియా అని పలకాలిట), Madrid చూశే మా విహారయాత్ర. యూరప్ లో చారిత్రాత్మికమైన నగరాలన్నీ రెండుమూడు మైళ్ళ పరిధిలోనే ఉంటాయి. ఓపికుంటే నడిచే వెళ్ళచ్చు. కాకుంటే అన్ని చోట్లా నగర వాహనాలు (Metro Transport) ఉన్నాయి. Barcelona లో మేం ఎంచుకున్నది Sants station కి అతి దగ్గఱలో ఉన్న Abba Sants Hotel కావడంతో ఎక్కడికి వెళ్ళాలన్నా చాలా తేలికైంది. Sevilla లో Macarena ప్రాంతంలో Wall of Sevilla కి దగ్గఱున్న Exe Hotel Sevilla Macarena కొద్దిగా దూరం. దూరానికి ఖరీదుకీ రాజీ పడాల్సొచ్చింది. అన్నట్లు Macarena పాటతో ప్రసిద్ధమైనది Sevilla లోని ఈ Macarena ప్రాంతమే. Madrid లో అతి ముఖ్యమైన Puerto del Sol కి దగ్గఱైన Exe Hotel Europa లో ఉన్నాం. మూడూ బాగానే ఉన్నాయి.


ఇక 'ఏ దేశమేగినా.....' మన లాంటి వాళ్ళకి, ఎదురయ్యేది ఆహార సమస్య. నేను కోళ్ళూ కొక్కిరాళ్ళూ కాస్త తినగలను కానీ గుడ్డు వాసనొస్తే ice cream కూడా పారేస్తుంది మాకాంత. మఱి Spain లో అంతా వరాహ రాజ భుక్కులు (దాన్ని తెలుగులో చెప్పడానికి మనసొప్పటం లేదు). పొద్దున్న లేచినప్పటినుంచీ అదే కావాలి వాళ్ళకి. మాకు తినడానికి Paella (పయేయా అనాలట, మన భాష లో సంగడి లాంటిది), ఏవో కొన్ని చోట్ల veg sandwich తప్ప మఱేదీ దొఱికేది కాదు. పొద్దస్తమానూ అవి తినలేక వెతికితే ప్రతి ఊళ్ళోనూ Indian restaurants దొఱికాయి: Barcelona లో Plaza Espaanya దగ్గఱ స్వాగత్, Sevilla లో Parasol ("గొడుగు" ఆకారంలో ఉన్న ఒక అందమైన కట్టడం) పక్కనే ఉన్న Jaipur Palace, Madrid లో మేమున్న చోటికి అతి దగ్గఱలో Indian Aroma.

మఱొక సమస్య విదేశీ మారకం. అక్కడ అతి చిన్న దుకాణంలోనూ కూడా పద్దు కార్డ్లూ (Creidt cards) ఖర్చు కార్డ్లూ (Debit cards) తీసుకుంటారు. ఐతే ఒక చిన్న తిరకాసు. ఆ తీసుకునేది యూరోల్లోనైనా డాలర్లలోనైనా ఎలాగైనా తీసుకోవచ్చు. యూరోలైతే మీ bank వాళ్ళు దాని మీద 2-3% విదేశీ వాణిజ్య రుసుము (Foriegn transaction commission) వసూలు చేస్తారు. అలాకాదని డాలర్లైతేనా, రామాహరి, దుకాణంవాళ్ళే 10-15% ఎక్కువ తీసుకుంటారు. అంటే మీ మొత్తం ప్రయాణ ఖర్చు ఓ $2,000/- ఐతే, దానిమీద ఓ $300/- దాకా 'అదనపు క్షౌరం' అవుతుందన్నమాట. చాలా ఖచ్చితంగా, కార్డు ఇవ్వగానే, ఆలస్యం చేయకుండా యూరోలు అని చెప్పాలి. చాలా మంది ఎలా తీసుకోమంటారూ అని అడుగుతారు, కొందఱు అడక్కుండానే డాలర్లు చేశేసామండీ sorry అంటారు. నగదు (cash) చెల్లించేస్తే ఈ తిప్పలన్నీ ఉండవు. కానీ విమానాశ్రయంలోనూ అక్కడా ఇక్కడా విదేశీమారక దుకాణాలల్లో మాత్రం యూరోలు తీసుకోకండి.

వాళ్ళది ఘరానా దోపిడీ. అలాంటి ఒక చోట 100 యూరోలు కావాలంటే ఓ తప్పకుండా, $140/- ఇవ్వండీ అన్నారు, రేటు 1.15 కన్నా లేని ఒక రోజున. మీ ఖర్చు కార్డు (Debit card) వాడి ATM లో తీసుకోవడం ఉత్తమం. మీ bank వాళ్ళు చాలా మంచి రేట్లో మారకం చేస్తారు. వాడకపు రుసుము (ATM usage fee) 2-3 యూరోలు మాత్రం ఖర్చవుతుంది. కొన్ని రకాల ఖాతాలకైతే ఆ రుసుములు మీ Bank వాళ్ళు మీకు తిఱిగి ఇచ్చేస్తారు కూడానూ. మిగతా అన్నింటి కన్నా అది మంచి మార్గం. తిఱిగొచ్చేటప్పుడు మిగిలిన యూరోలన్నీ అలాగే ATM లో Debit card వాడి మీ ఖాతాలోకి జమ చేశేయచ్చు. అయ్యో ఇన్ని మిగిలి పోయాయే అన్న బాధ కూడా ఉండదు.

..Contd. Next page

**With Best Wishes from,**



# Dr. Janani Krishna
# &
# Dr. Krishna Kocherlakota

---

**Sri Maha Ganapathaye Namaha ♦ Sri Maha Saraswathyai Namaha ♦ Sri Veda Maathre Namaha ♦ Sri Gurubhyo Namaha**




Preserve Arsha Vignana ♦ Protect Vedic Parampara ♦ Promote Sanathana Dharma

## Annual Celebrations – Sahasra Lingaarchana

(With the blessings of Jagadguru Shankaracharyas of Dakshinamnaya Sri Sharada Peetham ,Sringeri
H H Sri Sri Bharati Tirtha Mahasannidhanam and H H Sri Sri Vidhu Sekhara Bharati Sannidhanam)

## On Saturday December 15th at 2 pm

At Sri Durga Mandir Auditorium Hall, 4240 Route 27, Princeton, NJ 08540

***Join us with your family & friends and extend your support for this auspicious and divine cause!***

**For more details contact:**

- **Sri. Sarma Chitti**
  **917-753-1902**
- Sri. Sekhar Vedula
  732-762-2449
- Sri. Ravi Kamarasu
  201-232-3347
- **Sri. Ramana Rachakonda**
  **609-647-0124**
- Sri. Rajeswar Rao Vojjala
  732-485-2262
- Sri. Kumar Tadepalli
  732-586-9320
- Sri. Srinivas Mallapragada
  732-261-6964
- Sri. Ravi Tippabhotla
  732-397-9795
- Sri. Satish Sistla
  908-420-9329
- Sri. Prasad Vootla
  201-247-0068
- Sri. Pawan Borra
  201-247-0068

హోటలూ, రైలు టిక్కట్లూ అలాంటి పెద్ద ఖర్చులకి పద్దు కార్డు వాడండి. ఏదైనా తకరారైతే వాళ్ళు మనవైపుండి మధ్యవర్తిత్వం చేస్తారు. భోజనానికీ, ice cream కీ అలాంటి చిల్లర మల్లర ఖర్చులకి ATM లొ తీసుకున్న పైకం వాడండి.

ఇక, అక్కడ ఏమి చూడాలీ అంటే, అది మీ ఇష్టం. యూరప్ లో అన్ని పట్టణాలూ పాతకాలపు రాజధానులు. ప్రతి ఊళ్ళోనూ రాజభవనాలూ, church లూ, cathedrals, ప్రదర్శనశాలలూనూ (Museums) బోలెడున్నాయి. మాకాంతకి museum అంటే ఒళ్ళు మంటైనా ఓపిగ్గా నా కోసం వచ్చింది. Barcelona లో Picasso museum ఒక మహాద్భుతం. ఆ పిచ్చి గీతలు మనకేం అర్థమౌతాయి అనుకుంటూనే వెళ్ళాం. కానీ అక్కడ చూస్తే ఆయన paint brush చేతిలో పుచ్చుకుని పుట్టాడా అనిపించింది. పదమూడేళ్ళ ప్రాయంలో ఆయన వేసిన చిత్రాలు, ముఖ్యంగా వాళ్ళమ్మ గారి చిత్రం, జీవం ఉట్టి పడ్తూ ఉన్నాయి. ఎంత గొప్పగా వేశాడు సరే సరి, నాకైతే మాత్రం ఎంత ప్రేమగా వేశాడూ అనిపించింది. ఐతే ఒక జాగ్రత్త - రోజుకింతమంది అని లెక్కగా టిక్కెట్లమ్ముతారు. కాబట్టి మనక్కావలసిన రోజుకీ సమయానికీ చాలా ముందుగా కొనుక్కోవాలి, ఆ చెప్పిన time కి వెళ్ళాలి. ఓ అరగంట అటూ ఇటూ ఐనా లోపలికి వెళ్ళనివ్వరు. ఆ ఊళ్ళో మఱొక అద్భుతం Anton Gaudi అనే శిల్పి (architect) పథకం వేసి నిర్మాణం మొదలు పెట్టిన Sagrada Familia అంటే Church of the Holy Family. కంప్యూటర్లూ, ఆధునిక సిద్ధాంతాలూ software ఏమీ లేని 1880 ప్రాంతాలలో మొదలు పెట్టారు నిర్మాణం. అవి ఏవీ లేకుండానే, కేవలం తాళ్ళతో నమూనాలు (Models) చేశారట. వాటికి చేతివేలంత సంచులు కట్టి load calculations కోసం వాటిలో ఇసుక నింపి లెక్కలు కట్టి బ్రహ్మాండమైన నిర్మాణ పద్ధతులు కనిపెట్టాడట ఆయన. దీని నిర్మాణం ఇంకా సాగుతూనే ఉన్నది. ప్రస్తుతానికి 300 అడుగుల శిఖరాలు ఆరు పూర్తయ్యాయి. ఇంకా ఒక 400 అడుగుల శిఖరం, ఒక 500 అడుగుల శిఖరం కట్టాలట. అవన్నీ కూడా ఆయన అప్పట్లో వేసిన లెక్కల ప్రకారమే కట్తారట.

Barcelona దగ్గఱలో ఉన్న ఒక కొండ మీద క్రైస్తవ మఠం, Monserrat Monastery. Montserrat అంటే serrated mountain, ఱంపపు పళ్ళ కొండ అని అర్థం. కొండచరియలంతా ఱంపంతో కోసినట్టు గాళ్ళు గాళ్ళుగా ఉంటాయి. చాలా ఆహ్లాద కరమైన ప్రదేశం. కొండ మీదకి వెళ్ళడానికి రెండు మార్గాలు; ఆకాశమార్గాన ropeway ఒకటి Funicular railway మఱొకటి. పళని కొండలెక్కడానిక్కూడా funicular railway ఉందట. ఈ రైలు పట్టాల మీద నడుస్తునంది కానీ దీనిలో ఇంజనుండదు. రైలు పెట్టెకి ఒక బలమైన తీగ కట్టి, బావిలోంచి బక్కెట్టు లాగినట్లు లాగుతారు. కాబట్టి తాటి రైలు అనొచ్చేమో.

Sevilla లో అతి ప్రాచీనమైన Cathedral చూడ తగ్గది. మన గుళ్ళలో లాగే ప్రధాన దేవాలయం, దానికటూ ఇటూ చిల్లర దేవతల గుళ్ళూనూ. వ్యక్తి పూజా విగ్రహ పూజా లేవంటారు, వాటి నిండా విగ్రహాలే, పురాణ కథల చిత్రాలే. ఇక పోతే Flamenco Dancing కి పుట్టినిల్లు ఈ పట్టణం, ముందుగా టిక్కట్లు కొనుక్కుని తప్పకుండా చూడండి.

Madrid లో ఉన్న రెండు రోజుల్లో ఒక రోజు Prado Museum వెళ్ళాం. వేల వేల చిత్రాలున్నాయక్కడ. రెండో రోజు దగ్గఱలో ఉన్న Toledo వెళ్ళాం. కొండమీదున్న ఈ ఊరు ఒకానొక కాలంలో దక్షిణామెరికా అంతటికీ, ఇంకా దాదాపు యూరప్ అంతటికీ రాజధాని. 'రవి గ్రుంకని సామ్రాజ్యం' (An empire where the Sun never sets) అన్న గొప్పలు British వాళ్ళ కన్నా ముందు Spain వాళ్ళే చెప్పుకున్నారు. ఆ పట్టణాన్ని ఇంకా అలాగే ఒక కాల గుళిక (Time Capsule) లాగా ఉంచుతున్నారు. ఊరంతా యూరోపియన్ ముస్లిం సాంప్రదాయాల మేలు కలయిక. చూడ చక్కని ఊరు. కాకపోతే ఆ కొండ మీద ఎక్కా దిగా లేక మా ఒళ్ళూ కాళ్ళూ హూనం అయ్యాయి.

అంతా కలిసి ఓ పది రోజుల్లో మూడూళ్ళూ తిఱిగి 'మళ్ళీ మనఊరికి తిరిగొచ్చేశాం'.



# SAI DATTA PEETHAM
## & CULTURAL CENTER
## SHIRDI IN AMERICA®

Address: 902, Oak Tree Road, Suite #100, South Plainfield, NJ 07080
Email- info@saidattanj.org, Telephone: 732-809-1200, 516-359-8178(M)

श्रध्दा

सबूरी

# Sai Datta Peetham
# Shirdi In America



## Shirdi Sai Maha Samadhi
### Centenary (100 years) Celebrations

**As part of Shirdi Sai Baba's Centennial celebrations Sai Datta Peetham successfully completed various Devotional, Cultural, and Humanitary Service activities.**

**(03/18/2018) through Baba Punya Thithi (10/18/2018)**

## Conducted
## Shirdi In America Bhoomi Puja
## on October 18, 2018



**Nirmana Seva Sponsorship**

**Each Sq.Foot $251**

**Shirdi in America Location: 583 South Middlebush Road, Somerset, NJ 08873.**

## 2nd Laksha Lalitha Mahayagnam



**Sai Datta Peetham successfully completed Shri Lalitha Sahasranama stotra parayana Maha Yagna. Devotees across the globe chanted Lalitha Sahasra Nama Stotra Parayanam more than 100,000 (1 lakh) times for World Peace**

## We offer all kinds of Priest Services

**Contact: 732 809 1200 | www.saidattanj.org**

# దాహం

## ఓట్ర ప్రకాష్ రావు

ఆ చిన్ని మొక్క  దాహంతో ఎండిపోతున్నది
జాలిగా ఆకాశం వైపు చూసింది
ఆగర్భ శత్రువులా సూరీడు మరింత తీక్షణంగా చూస్తుంటే
వాడిపోతున్న ఆ మొక్క నందు  నలుపు రంగు ప్రవేశించసాగింది.
ప్లాస్టిక్ చెత్తలో ఎక్కువశాతం ప్లాస్టిక్ బాటిల్స్ అన్న
వార్తను బిగ్గరగా చదువుతూ వాటర్ బాటిల్ కొన్నాడా యువకుడు.
అతను త్రాగుతున్నప్పుడు కొంతైనా తనపైన
పడుతుందన్న ఆశతో ఆ మొక్క   జాలిగా చూడసాగింది
కొన్ని చుక్కల నీరు అతని పెదవులపైనుండి జారింది.
చుబుకం మీదుగా క్రిందకు రాసాగింది.
ఆ చుక్కల నీరు చాలు తన ప్రాణం
కాపాడుకొనడానికి అనుకొంటూ ఆత్రుతతో చూడసాగింది.
అతని చేతిలోని ఖాళీ  ప్లాస్టిక్ బాటిల్ జారవిడిచితే మొక్క పై పడింది
నీటి చుక్కలు ప్లాస్టిక్ బాటిల్ పై పడి చెల్లా చెదురై   మొక్కకు దూరంగా  పడింది.
చుక్క నీటికై ఎదురుచూసే సమయం ఓపిక క్షీణించింది
ఇవే ఆఖరి క్షణాలు అనుకొంటూ ఆ చిన్ని మొక్క  క నులు మూయసాగింది.
జరిగినదంతా చూసిన ఆ భూమాత హృదయం
చెల్లా చెదురైన  నీటిచుక్కల్లా ముక్కలు ముక్కలుగా పగిలింది.

---

## TFAS & DTA Sangeetha Vibhavari - June 24, 2018



# CENTER FOR KUCHIPUDI DANCE





## KUCHIPUDI, FOLK, FUSION DANCE CLASSES FOR ALL AGES AND LEVELS AT

- SOMERSET
- EDISON
- WEST WINDSOR
- MONROE
- BORDENTOWN
- SOUTH JERSEY
- KENDALL PARK



**CENTER FOR KUCHIPUDI DANCE**

**Artistic-Director : Indira Sreeram**

(A dance school with more than 20 yrs of experience in the Tristate)

For more info :please call or email: 732-476-8745 (cfkdance@gmail.com)


**http://www.kuchipudidancecenter.com**

*With Best Compliments from...*

# SIDDHENDRA
## KUCHIPUDI ART ACADEMY

## Swathi Atluri
Artistic Director

732 429 2948
kuchipudi_usa@yahoo.com



**NJ, NY, CONNECTICUT AND PENNSYLVANIA**

Volanté

# Accelerating Digital Transformation in Financial Services

Global payments and capital markets software leader trusted by over 100 financial institutions worldwide

volantetech.com


**Global Headquarters**
Harborside 5,
185 Hudson Street, #1605
Jersey City, NJ 07311, USA
Office +1 (201) 258-7459

**Europe and Asia**
Level 17, Dashwood House,
69 Old Broad Street,
London, EC2M 1QS, UK
Office +44 (0) 207 562 8302

**Latin America**
Paseo de la Reforma 296,
Juárez, 06600 Ciudad de México
CDMX, México
Office +52 (55) 8000 6381

**Middle East and Africa**
33rd Floor, HDS Business Centre,
Cluster M, Jumeirah Lakes Towers,
Dubai, UAE. P.O. Box 487282
Office +971 (0)4 364 1213